



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శుక్రవారం 22 ఆగస్టు 2025 పేజీలు 11


# రైతుల గురించి ఆలోచించే పార్టీ బీజేపీ

- రైతుల హామీలను మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం
- తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాగానే రైతులకు అన్ని రకాల మేలు
- రాష్ట్ర ప్రభుత్వం రోడ్ల విషయంలో నిర్లక్ష్యం
- బీఆర్ఎస్, కాంగ్రెస్‌తో ప్రజల జీవితాల్లో మార్పు లేదు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్‌రావు






చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 21) ః రైతుల గురించి ఆలోచించే పార్టీ బీజేపీ అని, మోడీ ప్రభుత్వ హయం లో రైతులకు ప్రోత్సాహం అందు తుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్‌రావు అన్నారు. పల్లె పల్లెకు బీజేపీ కార్యక్రమంలో భాగంగా గురువారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం చన్‌వెల్లి గ్రామంలో ప్రారంభించారు.

అంతకుముందు మున్సిపాలిటీ పరిధిలోని మల్కాపూర్ స్టేజీ వద్ద బీజేపీ శ్రేణులు రాష్ట్ర అధ్యక్షులకు ఘనస్వాగతం పలికారు. అనంతరం చేవెళ్లలోని ఫర్టిలైజర్ దుకాణాల్లో యూరియాను పరిశీ లిం చారు. అనంతరం చేవెళ్ల శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.పామెన, చన్‌వెళ్లి, బస్తేపూర్ గ్రామాల్లో పార్టీ జెండాను ఎగరవేశారు. చన్‌వెల్లిలో ఏర్పాటు చేసిన రైతు సమ్మేళనం, ఖానాపూర్ స్టేజీ వద్ద ఏర్పాటు చేసిన యువసమ్మేళనంలో ఆయన ప్రసంగిస్తూ.... మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద చిన్న రైతులకు ప్రతి ఏడాది మూడు దఫాల్లో రూ.6వేలు జామ చేస్తుందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రక టించిన రైతు భరోసా రూ.15వేలు ఇస్తామని మాట తప్పిందని మండిపడ్డారు. అధికా రంలోకి వచ్చి 19నెలలు దాటిన అమలు చేయ లేదన్నారు. రైతులకు అన్ని హామీలు బంద్ అయ్యాయని ధ్వజమెత్తారు. ఈ ప్రాంత రైతులు రెగ్యూలర్ క్రాప్స్ కాకుండా ఫ్లోరీకల్చర్ పంటలు సాగు చేస్తున్నారన్నారు. రైతుల ఆలోచన విధానం మారాలని, పంటల విషయంలో నూతన పద్దతులు అవసరమన్నారు.

మిగతా 2లో

## బురద రోడ్లు...ప్రయాణికుల కష్టాలు





జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 21):జల్ పల్లి మున్సిపాలిటీ రిలయన్స్ కాలనీలో బురద, గుంతల రోడ్లతో కాలనీ ప్రజలకు కష్టాలు తప్పడం లేదంటున్నారు. ఇటీవల కురిసిన వర్షానికి రిలయన్స్ కాలనీలో రోడ్లు గుంతలగా మారడంతో పాదాచారులకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందిగా మారిందని, రిలయన్స్ కాలనీలో ఎక్కడ చూసినా గుంతలు బురద కావడంతో ప్రయాణం చేయాలంటేనే జంకుతున్నారని అక్కడి ప్రజలు తెలిపారు. వర్షం వస్తే రిలయన్స్ కాలనీలో ప్రయాణం చేయటం సులభతరం కాదని, కాలనీలో ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి నెలకొందని స్థానిక ప్రజలు వాపోతున్నారు.గుంతలుగా ఏర్పడ్డ రోడ్లపై ప్రయాణం చేసిన వాహనదారులు కింద పడ్డ దాఖలు కూడా ఉన్నాయని, కాలనీలో ఎక్కడ కూడా సీసీ రోడ్లు లేవని, అధికారులు ఇక్కడి పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని రోడ్లు వేయాలని రిలయన్స్ కాలనీ ప్రజలు కోరుతున్నారు.

## గులాబ్ జామ్‌లో పేడ పురుగు...


గులాబ్ జామ్‌లో కనిపిస్తున్న పెడ పురుగు

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 21):** కుల్కచర్ల మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ రాజస్థానీ స్వీట్ హౌస్ బేకరీ లో తీసుకున్న గులాబ్ జామ్ లో పేడ పురుగు వచ్చిన సంఘటన గురువారం జరిగింది. ఓ వ్యక్తి ఇంటికి తీసుకు వెళ్లేందుకు స్వీట్ హౌస్ లో పార్సల్ చేయించుకున్నాడు. ఇంటికి వెళ్లి చూసేసరికి దాంట్లో పేడ పురుగు కనిపించింది. వెంటనే సదరు వ్యక్తి స్వీట్ హౌస్ కి వచ్చి తిరిగి ఇచ్చాడు. అపరిశుభ్రంగా ఉన్న ఇలాంటి పదార్థాలు సరఫరా చేస్తున్న వారి పైన సంబంధిత అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

## వికారాబాద్‌లో అక్రమ నిర్మాణాల జోరు

**-అనుమతులు ఒకలా.. నిర్మాణాలు మరోలా...**

**- అక్రమ నిర్మాణాలపై మౌనం వహిస్తున్న మున్సిపల్ అధికారులు**




వికారాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 21)ః వికారాబాద్ మున్సిపల్‌లో అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. అనుమతులు ఒకలా తీసుకొని నిర్మాణాలు మరోలా సాగిస్తున్నారు. ప్రధానంగా రెసిడెన్షియల్ నివాస గృహాలుగా అనుముతులు తీసుకొని అందులో

మిగతా 3లో

మీర్ పేట్ నూతన కమిషనర్‌గా

## నాగమణి బాధ్యతలు



బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 21): మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ గా నాగమణి పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన జ్ఞానేశ్వర్ పదవి విరమణ చేసినప్పటినుండి ఇన్చార్జిగా తుక్కుగూడ మున్సిపాలిటీ కమిషనర్ అయిన వాణి రెడ్డి చేస్తున్న నేపథ్యంలో దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ గా పనిచేసి బదిలీలో నాగమణి మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా వచ్చి గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఉప కమిషనర్ సంరెడ్డి నాగేందర్ రెడ్డి ఆమెకు స్వాగతం పలికారు.

దమ్మాయిగూడ 2 బిహెచ్‌కే

## కాలనీల సమస్యలు పరిష్కరిస్తాం

**... దశల వారీ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ మను చౌదరి హామీ**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 21):** కీసర మండలంలోని దమ్మాయి గూడలోని అహ్మద్ గూడ 2 బిహెచ్‌కే కాలనీల లో నివాసులు ఎదుర్కొం టున్న సమస్యలను త్వరి తగతిన పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి హామీ ఇచ్చారు. గురువారం కాలనీలను ప్రత్యక్షంగా పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ...

మిగతా 3లో

# రైతుల గురించి ఆలోచించే పార్టీ బీజేపీ

**మొదటిపేజీ తరువాయి...** మోడీ ప్రభుత్వంలో రైతులకు అన్ని రకాల ప్రోత్సాహాలు అందుతున్నాయన్నారు. రైతులకు 60శాతం సబ్సిడీ నాబర్డ్ నుంచి లభిస్తుందన్నారు.నేషనల్ హార్టీకల్చర్ బోర్డు కింద వివిధ పథకాల ద్వారా రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఇతర దేశాల నుంచి విత్తనాలు దిగుమతి అవుతున్నాయని, భవిష్యత్తులో మన దేశం నుంచే విత్తనాలు ఇతర దేశాలకు ఉత్పత్తి చేయగల సామర్థ్యం ఉందన్నారు. రైతులకు లాభం జరగాలని, 27రకాల పంటల్లో అయిల్ సీడ్స్,పుడ్ గ్రెయిన్స్, ఆహార గింజలు, పప్పు ధాన్యాలు తక్కువ ధరకే అందిస్తుందన్నారు. సాగునీటి విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పేరుతో అరచేతిల్లో వైకుంఠం చూపించి మరిచిపోయిందన్నారు. ప్రధానమంత్రి కృషి సింహాయి యోజన బోర్ వెల్స్ కోసం అనేక పథకాలకు కోట్లాది రూపాయాల నిధులు కేటాయిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పథకాన్ని వినియోగించుకుంటే కేంద్రానికి పేరు వస్తుందని పట్టించుకోవడం లేదన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు రైతులను ఆదుకోవాలని ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ఫసల్ బీమా పథకాన్ని అమలు చేస్తుంటే... దాన్ని రాష్ట్రంలో అమలు చేయడం లేదని విమర్శించారు. భూ పరీక్షలు చేసి పంటల సాగు యోగ్యాత గురించి సాయిల్ హెల్త్ కార్డులు అందిస్తుందన్నారు. రైతుల జీవితాల్లో గొప్ప మార్పు కోసం పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం తప్పా మరేది అమలు చేయలేదన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాగానే రైతులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. పంటలకు సాంకేతికంగా ఆర్థిక మద్దతుతో పాటు మార్కెట్ వ్యవస్థను బలోపేతం చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు డిక్లరేషన్ హామీలను మరిచిపోయి రైతు సమస్యలను పక్కన పెట్టిందన్నారు. మోడీ ప్రభుత్వం గ్రామీణ పేదల కోసం ఉచిత బియ్యం, ఇల్లు, మరుగుదొడ్లు, గ్యాస్ కనెక్షన్లు, పొదుపు సంఘాల మహిళలకు బ్యాంకు రుణాలు, యువతకు స్వయం ఉపాధి రుణాల వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. గ్రామాల్లో రోడ్లు,మరుగుదొడ్లు, వీధి దీపాలు, స్మశాన వాటికలు, రైతు వేధికలు,హరితహారం పథకం కింద మొక్కలు నాటడం వంటి అనేక కార్యక్రమాలు కేంద్ర సహకారంతోనే అమలవుతున్నాయన్నారు. ప్రధానమంత్రి సడక్ యోజన్ పథకం కింద ప్రతి గ్రామానికి దేశవ్యాప్తంగా రూ.60వేల కోట్లతో పక్కా రోడ్ల నిర్మాణం నిధులు కేటాయించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రోడ్ల విషయంలో నిర్లక్ష్యం వహిస్తుందని, దీంతో రోడ్డు ప్రమాదాలుతీవ్రంగా అవుతున్నాయన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి, కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చిన ప్రజల జీవితాల్లో మార్పు రాలేదని, నిజమైన అభివృద్ధి కోసం గొప్ప మార్పు కోసం ప్రజలు బీజేపీకి అవకాశం ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు రాజ్‌భూపాల్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, రాష్ట్ర నాయకులు అందెల శ్రీరాములు, ప్రభాకర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, అంజన్‌కుమార్‌గౌడ్, మాజీ ఎంపీపీ విజయలక్ష్మి, జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ జంగం శివానందం, మున్సిపల్, మండల పార్టీ అధ్యక్షులు అనంత్‌రెడ్డి, మున్నూర్ శ్రీకాంత్, యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి, నాయకులు కుంచం శ్రీనివాస్, జయశంకర్, సామ రవీందర్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, వాసుదేవ్‌కన్నా, ఇంద్రసేనారెడ్డి, పత్తి సత్యనారాయణ, కృష్ణమోహన్, శ్రీనివాస్‌రెడ్డి, ఆశోక్ తదితరులు ఉన్నారు.

# మాతృదేవోభవ అనాధాశ్రమానికి నాగార్జున విద్యార్థుల వితరణ

★చిన్నారుల్లో సేవా భావం పెంపొందించాలి ★చిన్నారులకు సమాజం పట్ల అవగాహన కల్పించాలి...చైర్మన్ గుమ్మకొండ విఠల్ రెడ్డి





బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 21): ఇటీవల నాగార్జున మాంటె స్సోరి ఐఐటి ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు ఛారిటి డే నిర్వహించిన సందర్భంగా నాదర్గుల్లోని మాతృదేవోభవ అనాధ ఆశ్రమానికి నిత్యవసర సరుకులు విరాళంగా అందజేశారు. మూడు క్వింటాళ్ల బియ్యం 30 కిలోల కందిపప్పు అందజేశారు. నాగార్జున విద్యాసంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్ రెడ్డి జన్మదిన సందర్భంగా పాఠశాలలో ఛారిటి డే నిర్వహించి విద్యార్థుల నుంచి కొంత డబ్బులు సేకరించిన ఆ డబ్బుతో సరుకులు, వాటికి తోడు యజమాన్యం మరికొంత అమౌంట్ కలిపి ఆశ్రమానికి అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా గుమ్మకొండ విఠల్ రెడ్డి మాట్లాడుతూ... చిన్నారులలో సేవ భావంపెంపొందించడానికి తమ పాఠశాలల్లో ఏడాదికి ఒక రోజు ఛారిటి డే నిర్వహిస్తున్నామని అన్నారు. సమాజంలోని అభాగ్యుల పట్ల ప్రతి ఒక్కరు సేవా భావం కలిగి ఉండాలని విఠల్ రెడ్డి అన్నారు. చిన్నారులకు సమాజం పట్ల అవగాహన కల్పించి వారిని ఉన్నత విలువలు కలిగిన పౌరులుగా తీర్చిదిద్దాలని విఠల్ రెడ్డి సూచించారు. చిన్నారుల వ్యక్తిత్వ వికాసానికి తమ విద్యాసంస్థల్లో అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె. విజయ్ కుమార్, స్కూల్ ఇన్చార్జులు దుర్గ, రాధిక, సంధ్య ప్రశాంతి ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహాదర్నాను విజయవంతం చేయండి



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 21):

## యుఎస్‌పిసి ఆద్వర్యంలో కరపత్రం విడుదల

ఈ నెల 23న ఉపాద్యాయ సంఘాల పోరాట కమిటీ నేతృత్వంలో హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన రాష్ట్ర స్థాయి మహాదర్నాను విజయవంతం చేయాలని యుఎస్‌పిసి నేతలు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని ఎమ్మార్సి భవన ఆవరణలో ఎంఈవో మనోహర్ ఆద్వర్యంలో దర్నాకు సంబందించిన గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా యుఎస్‌పిసి నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ ఉపాద్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బదిలీలలతో పాటు పదోన్నతుల షెడ్యూల్‌ను తక్షణపై విడుదల చేయడంతో పాటు సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్దరించాలని కోరారు. పాఠశాల విద్యకు ఏకీకృత సర్వీస్ నిబందన రైపొందించి కళాశాలల అద్యాపకుల ఖాళీలతో శాశ్వత నియామమకాలు చేపట్టాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఐదు డిఏలను విడుదల చేసి పిఆర్‌సిని అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం ప్రతి నెల పెండింగ్ బిల్లులకు రు.700 కోట్లు కేటాయిస్తామని చెప్పి మాట తప్పడం దురదృష్టకరమన్నారు. కేజిబివి, యుఆర్ఎస్, గురకుల ఉపాద్యాయ సమస్యల పరిష్కారం కోరుతూ దశల వారి ఉద్యమాల తరువాత హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి మహాదర్నా నిర్వహిస్తున్నామన్నారు. యుపిఎస్‌సి ఆద్వర్యంలో జరిగే ఈ దర్నా కార్యక్రమానికి బారీ సంఖ్యలో ఉపాద్యాయులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యుపిసిఎస్ డివిజన్ నాయకులు కె వెంకటయ్య, ఎన్ నర్సింలు గౌడ్, అర్జునప్ప, రవీంద్రనాథ్, చంద్రశేఖర్, మధు, మోహన్, భరత్, హరికృష్ణ, అర్జునయ్య, సురేందర్, శివరాములు, కృష్ణ, నర్సింహులు, లక్ష్మిదేవమ్మ, మంజుల,సమత, వైష్ణవి, రామకృష్ణ, వినీత్, శివ, బాలయ్య, తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ ధాన్యం సేకరణకు...

# అన్ని ఏర్పాట్లు చేయాలి

**- సంబంధించిన అధికారులకు అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి ఆదేశం**

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 21) :రానున్న ఖరీఫ్ సీజన్లో అవసరమైన ధాన్యాన్ని సేకరించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.గురువారం అదనపు కలెక్టర్ ఛాంబర్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం జిల్లాలో 33వేల హెక్టార్ల ధాన్యం సేకరణ అంచనా వేసినందున, ఎక్కడ కూడా సమస్య తలెత్తకుండా ముందస్తుగా గుర్తించి పరిష్కరించాలన్నారు. ధాన్యం కొనుగోలుకై 33 కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయడంతో పాటు ఎలక్ట్రానిక్ పరికరాల పనితీరును మరొకసారి పరిశీలించాలని, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన పరికరాలను, గన్నీ బ్యాగులను, టార్పిలిన్స్ అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆయన సూచించారు.పౌర సరఫరాల శాఖ అధికారి వనజాత, జిల్లా మేనేజర్ గోపికృష్ణ, డీఆర్డీఓ శ్రీలత, వ్యవసాయ శాఖ అధికారి ఉష, జిల్లా కో ఆపరేటివ్ అధికారి సుధాకర్, మార్కెటింగ్ శాఖ అధికారి రియాజుద్దీన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వందే గో మాతరం జాతీయ ఉపాధ్యక్షురాలుగా డాక్టర్ ఎర్రం పూర్ణ శాంతి గుప్తా నియామకం

**పూర్ణ శాంతి నిస్వార్థ సేవలను గుర్తించి జాతీయ బాధ్యతలు**



బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 21):నమో మిషన్ వందే గోమాతరం జాతీయ ఉపాధ్యక్షురాలుగా హైదరాబాదుకు చెందిన సమాజ సేవకురాలు డాక్టర్ ఎర్రం పూర్ణ శాంతి గుప్తాను నియమించినట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వీర మద్విరాజ్ ఆచారి సిపల్లే ఆమెకు నియామక పత్రం అందజేశారు. గురువారం నాడు ఈ మేరకు న్యూఢిల్లీ కార్యాలయం నుంచి నియామక పత్రం ప్రశంసా పత్రం జారీ చేశారు. గో సేవ, సనాతన ధర్మం, భారతీయ సంస్కృతులను విలువలను కాపాడడం సమాజంలో చేస్తున్న సేవలను భారతీయ పౌరురాలుగా ఆమె చేసిన సేవలను గుర్తించి తమ సంస్థలో ఆధ్యాత్మిక విభాగంలో కీలక పదవి అప్పగించినట్లు అందులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎర్రం మాట్లాడుతూ... తనకు బాధ్యత అప్పగించిన నేపథ్యంలో ఆ పదవికి తగిన న్యాయం చేస్తారని, తన సేవలను మరింత విస్తృతం చేసి సేవ చేస్తానని అన్నారు. తన నిస్వార్థ సేవలను గుర్తించి బాధ్యతలను అప్పగించినందుకు నమో మిషన్ వందే గోమాతరం సంస్థ, తనకు సహకరించిన వారికి ఆమె హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# బాలాజీ ఆలయంలో కొలువుదీరిన నూతన కమిటీ

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్ట్ 21):బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మామిడిపల్లి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం నూతన కమిటీ కొలువుదీరింది. బాలాజీ ఆలయంలో నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారానికి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఆయన సమక్షంలో ఆలయ ఈవో మురళీకృష్ణ కమిటీ సభ్యుల ప్రమాణ శ్రీకారం చేయించారు. ఈ సందర్భంగా కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆలయాల్లో ధూప దీప నైవేద్యాలకు కరువు లేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఆలయ కమిటీలు అభివృద్ధితోపాటు దేవుడి మాన్యాలు, భూములను పరిరక్షించుకోవాలని సూచించారు. శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ చైర్మన్ గా కళ్లెం నరేష్ గౌడ్, కమిటీ సభ్యులుగా సి చెన్నయ్య, జి శేఖర్ ముదిరాజ్, కే భాస్కర్, ఏ రజినీకాంత్, జి రాధిక, ఏ అనిత ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో లాల్ సతీష్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ చైర్మన్ లాల్ విజయ్ గౌడ్, మంకాల భాస్కర్, లాల్ జగదీశ్వర్ గౌడ్, గురుజని శ్రీనివాస్ గౌడ్, లాల్ ప్రవీణ్ గౌడ్, ఆదిలా రజనీకాంత్, కాసాని సిద్దు, గ్రామ పెద్దలు ఎడ్ల వాసుదేవారెడ్డి, కే నందీశ్వర్, ఆలయ అర్చకులు యు సుధీర్ కుమార్, ఇన్స్పెక్టర్ ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

## దమ్మాయిగూడ 2 బిహెచ్‌కే
# కాలనీల సమస్యలు పరిష్కరిస్తాం



మొదటిపేజీ తరువాయి...

41 బ్లాకులలోని సమస్యలను దశలవారీగా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎలక్ట్రిసిటీ ఫ్లక్చ్యుయేషన్, ట్రాన్స్‌ఫార్మర్ల భద్రత కోసం కంచె ఏర్పాటు, అవసరమైన చోట కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడాన్ని వెంటనే చేపడతామని చెప్పారు. సెల్ ఫోన్ సిగ్నల్స్ సమస్యను పరిష్కరించేందుకు సెల్ టవర్ స్థలాన్ని గుర్తిస్తామని వెల్లడించారు. వర్షపు నీరు పారేందుకు పైప్‌లైన్ల మరమ్మత్తులు, ఇళ్లలో గోడలు బీటలు వారడం, నీరు కారడం వంటి సమస్యలను నివారిస్తామని హామీ ఇచ్చారు. లిఫ్ట్ మరమ్మత్తులు, సెల్లార్‌లోని నీటి నిల్వ సమస్యలు తొలగించే చర్యలు తీసుకుంటామని, పిల్లల కోసం పార్కు, ఆట వస్తువులు సమకూర్చి, పార్కు పక్కన ఉన్న సంపుకు ప్రహరీ గోడ నిర్మిస్తామని తెలిపారు. 9వ అంతస్తు పైభాగంలో చిప్పింగ్ వర్క్ చేయించి నీరు కారకుండా చర్యలు చేపడతామని చెప్పారు. స్కూల్, బస్తీ దవాఖానా, అంగన్‌వాడీ సెంటర్ ఏర్పాటును పరిశీలిస్తామని, స్ట్రీట్ లైట్లు, బస్సు సౌకర్యాలు అందిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.

ప్రతిరోజూ చెత్త సేకరణకు మున్సిపాలిటీ చర్యలు తీసుకుంటుందని, అదే సమయంలో నివాసులు కూడా తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. డ్రైనేజీ సమస్యలపై స్పందిస్తూ, ప్రతి ఇంటికి తాగునీరు అందించేలా, డ్రైనేజీ నీరు పైకి రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. ధార్మిక అవసరాలకు అనుగుణంగా మందిరం, మసీదు, చర్చి నిర్మాణానికి కూడా అనుమతి ఇస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అదనంగా, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటుచేసి ఎన్నికలు నిర్వహించి సమస్యల పరిష్కారం కోసం ప్రతినిధులను ఎన్నుకోవాలని సూచించారు. స్థానికులు కోరిన స్మశానవాటిక, ఉపాధి అవకాశాలు, సెల్ టవర్ ఏర్పాటుపై కూడా త్వరలో నిర్ణయం తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ అన్ని బ్లాకులను పరిశీలించి నివాసుల సమస్యలకు స్పందించడంతో, స్థానికులు చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో జిల్లా హౌసింగ్ అధికారి రమణమూర్తి, కీసర ఎంఆర్‌ఒ అశోక్, దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తాండూరులో విత్తన వినాయకుల పంపిణీ...

- విత్తన గణపతిని పూజిద్దాం, పర్యావరణాన్ని కాపాడదాం
- బీసీ కమిషన్ మాజీ మెంబర్ శుభప్రద్ పటేల్ వెల్లడి



విత్తన వినాయకులను పంపిణీ చేస్తున్న దృశ్యం.

**తాండూరు, మేజర్ న్యూస్(ఆగస్ట్ 21):** తాండూరు పట్టణంలో గురువారం నాడు ఎన్నెస్పీ ట్రస్ట్ ఆధ్వర్యంలో విత్తన గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. పట్టణంలోని మార్రెడ్డి పల్లి రోడ్డు మార్గంలో గల ఎన్.ఎస్.పి ట్రస్ట్ కార్యాలయంలో విత్తన గణపతి విగ్రహాల కార్యక్రమానికి ఆ ట్రస్ట్ చైర్ పర్సన్ శివానితో కలిసి బీసీ కమిషన్ మాజీ మెంబర్ శుభప్రద్ పటేల్ ఆధ్వర్యంలో పంపిన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్స్ ఐన కోట్రికా విజయలక్ష్మి, స్వప్న, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... విత్తనం వినాయకుడిని పూజించడం కోసం ప్రతిఒక్కరు ముందుకు రావాలని, దీంతో పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ.... గ్రీన్ ఇండియా ఛాలెంజ్, హరిత సేవ వ్యవస్థాపకులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన పర్యావరణ పరిరక్షణ కోసం విత్తన గణపతిని పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. దీంతో నీటి కాలుష్యం కాకుండా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్, ప్రెసిడెంట్ బసంత్, సోమనాథ్, ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ప్రతి నిధులు, మరియు ఎన్.ఎస్.పి ట్రస్టు సభ్యులు బాను, నరేష్ గౌడ్, హరీష్, విజయ్, మహేష్, మనోహర్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# తాండూరులో విత్తన వినాయకుల పంపిణీ...

- పెసర పంట దిగుబడి అంచన
- జాతీయ గణాంకల అధికారి ఆర్ ప్రభాకర్ రావు, మండల గణంకల అధికారి పి.సందీప్ రెడ్డి

**దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 21):**

దోమమండల పరిధిలోనికిష్టాపూర్, గంజిపల్లి గ్రామానికి చెందిన రైతులు దొరవోని చెన్నకేశవులు, నీరటి రాఘవేందర్, అనంతమ్మ, వెంకటయ్య, సాగు చేసిన పెసర పంట దిగుబడి అంచన వేయడం జరిగిందనీ జాతీయ గణాంకాలు అధికారి ఆర్ ప్రభాకర్ రావు, మండల గణంకల అధికారి పి.సందీప్ రెడ్డి, మురళి తెలిపారు. ఈ సందర్భంగా పంట దిగుబడి 5 మీటర్ల పొడవు, 5 మీటర్ల వెడల్పులో పసర పంట సాగు దిగుబడి 0.890 కేజీల దిగుబడి వచ్చిందన్నారు. భారీ వర్షాల వల్ల పంట దిగుబడి తక్కువగా వచ్చిందనీ తెలిపారు. ఒక ఎకరాకు దిగుబడి మూడు నుండి నాలుగు క్వింటళ్ల రావాలన్నారు.

కానీ 80 నుండి 100 కేజీల దిగుబడి వస్తదనీ అంచన వేయడం జరిగిందన్నారు. రైతులు పంట దిగుబడి ఎక్కువ రావడానికి నాణ్యమైన విత్తనాలు, ఎరువులు వాడాలని రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటించి పంటలను సాగు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ బాబ్య నాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.





# వికారాబాద్‌లో అక్రమ నిర్మాణాల జోరు

మొదటిపేజీ తరువాయి...



ఆలంపల్లి రోడ్డులో అక్రమంగా కొనసాగుతున్న భవన నిర్మాణం

ఆసుపత్రులు, కళాశాలలు, వ్యాపారాలు చేస్తున్నారు. అంతేకాకుండా వికారాబాద్‌లో 1,2 ఫ్లోర్‌లకు అనుమతులు తీసుకొని అక్రమంగా 3,4 ఫ్లోర్లు అదనంగా నిర్మిస్తున్నారు. ఈ విధానం వికారాబాద్‌లో ఎక్కడ చూసినా దర్శనమిస్తుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్థలం విస్తీర్ణం బట్టి భవన నిర్మాణ అంతస్తులు వేయాల్సి ఉంటుంది. కాని అవేవి పట్టనట్టుగా 100 గజలాలలోపు ఉన్న స్థలంలో ఏకంగా 4,5 ఫ్లోర్‌లు నిర్మిస్తున్నారు. తాజాగా నిబంధనలకు విరుద్దంగా మరో రెండు భవనాలు వెలుగులోకి వచ్చాయి. పట్టణంలోని అనంతగిరి రోడ్డులో గల రైలు పట్టాల వద్ద సర్వే నెం: 57లో నిబంధనలకు విరుద్దంగా భవన నిర్మాణం కొనసాగిస్తున్నారు. 73 గజాలలో స్టిల్ట్ (కేవలం పార్కింగ్)తో పాటు రెండు ఫ్లోర్‌లకు అనుమతులు తీసుకొని 3 అంతస్తులు నిర్మించారు. పార్కింగ్‌కు వదిలేసిన స్టిల్ట్ ఫ్లోర్‌లో కూడా నిర్మాణాలు చేశారు. అదేవిదంగా ఆలంపల్లి రోడ్డు ఎచ్‌పిగ్యాస్ ఆఫీస్ పక్కన ఓ భవనాన్ని నిర్మిస్తున్నారు. ఈ భవన నిర్మాణంలో కూడా పై అంతస్తు నిబంధనలకు విరుద్దంగా అక్రమంగా నిర్మిస్తున్నారని సమాచారం. అక్రమంగా కొనసాగించే ఈ భవన నిర్మాణాన్ని గతంలో మున్సిపల్ అధికారులు పనులను నిలిపివేశారు. దీంతో కొన్ని రోజులు పనులు నిలిపివేశారు. ప్రస్తుతం మరల పనులను ప్రారంభించి అక్రమంగాపై అంతస్తు నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. ఇంత జరుగుతున్న మున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణదారుల జోలికి వెళ్లకపోవడం గమనార్హం. అక్రమ నిర్మాణాలపై మౌనం వహించడంతో మున్సిపల్ అధికారులపై పలు అనుమానాలకు బలం చేకూరుతుంది. ఇప్పటికైనా సంబంధిత అదికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం సమాజ సేవకులు భాస్కర్ గౌడ్



**దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 21):** దోమ మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామంలో గార్లపల్లి ఆశమ్మ అనరోగ్యంతో మృతి చెందడంతో మృత దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సబ్యులను ఓదార్చిఅంత్యక్రియల నిమితము అర్థిక సహాయము అందించిన సమాజ సేవకులు భాస్కర్ గౌడ్, ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నల్ల సాయిలు, పొట్ట అంజిలయ్య, నల్ల నర్సిములు, దోమ వెంకటయ్య, సరగళ్ల మైసయ్య, గార్లపల్లి భీమయ్య, ఏర్పుల మొగులయ్య, గార్లపల్లి భీమయ్య, తదితరులు పాలగొన్నారు.

## మహేష్ కుమార్‌కు డిఎం ఎచ్‌ఓ సన్మానం



మహేష్ కుమార్‌ను సన్మానిస్తున్న డిఎం ఎచ్‌ఓ లలితా దేవి

**వికారాబాద్ మేజర్ న్యూస్ (ఆగస్టు 21):**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జాతీయ ఆరోగ్య మిషన్ కింద ఎన్‌ఎచ్‌ఎం ప్రోగ్రాం అధికారిగా పనిచేస్తున్న మహేష్ కుమార్ డిఎం ఎచ్‌ఓ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. సోషలజీ విభాగం పిల్లల దత్తత మరియు కుటుంబ ఇంటిగ్రేషన్ విధానములో రీసెర్చ్ చేసి డాక్టరేట్ పొందిన సందర్భంగా ఆయనను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే లలితా దేవి, ప్రోగ్రాం అధికారులు కార్యాలయ సిబ్బంది సన్మానించారు.

# రైతుల భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి ఆదేశం



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 21) :భూ భారతి దరఖాస్తులను, ప్రజావాణి లో స్వీకరించిన దరఖాస్తులను పెండింగ్ లో లేకుండా త్వరగా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం భూభారతి దరఖాస్తుల పై, ఇతర అంశాలపై సంబంధిత ఆర్డీవోలు, తహసిల్దార్లు, ఇతర శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంత మందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని సంబంధిత ఆర్డీవోలకు, తహసిల్దార్లకు సూచించారు. ప్రజలు దళారులను నమ్మవద్దని, వారిని నమ్మి మోసపోవద్దని ఆయన తెలిపారు. జిల్లాలో రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి పెండింగ్ పెట్టకుండా అన్ని మాడ్యుల్స్ ప్రకారం పరిశీలన చేసి పరిష్కరించాలని తెలిపారు.



ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, పరిష్కారం కాని దరఖాస్తులకు సంబంధించి వెంటనే సంబంధిత దరఖాస్తుదారునికి సమాచారం అందించాలని ఆయన అన్నారు. పదేపదే అవే దరఖాస్తులు పునరావృతం అవుతున్నాయి. అలా కాకుండా వెంటనే పరిష్కరించాలని తెలిపారు. గోదాముల్లో నిల్వ ఉన్న బియ్యాన్ని పక్కదారికి మళ్ళించకుండా నేరుగా మిల్లులు చేరేందుకు పర్యవేక్షణ చేయాలని సివిల్ సప్లయ్ అధికారులకు సూచించారు.

ప్రభుత్వ భూములను గుర్తించి వాటిని ఆక్రమణలకు గురికాకుండా చూడాలని, ఆక్రమణలకు గురైన భూములను స్వాధీనం చేసుకోవాలని, ఆక్రమణదారులు పై చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ఈ టెలీకాన్ఫరెన్స్ లో డిఆర్ఓ సంగీత, ఆర్డీవోలు తహసిల్దార్లు సివిల్ సప్లయ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యోగతో ఆలోచన దృష్టి స్పష్టతను మెరుగుపరుస్తుంది : మాజీ మంత్రి దేవేందర్‌గౌడ్





మహేశ్వరం,మేజర్‌న్యూస్(అగస్టు 21): యోగతో ఆలోచన దృష్టి స్పష్టతను మెరుగుపరుస్తుందని మాజీ హోంమంత్రి , మాజీ రాజసభ సభ్యులు మంత్రి దేవేందర్‌గౌడ్‌అన్నారు. గురువారం తుక్కుగుడ మున్సిపాలిటిలోని దేవేంద్ర విద్యాలయంలో స్వా స్వామి శక్తిపై విద్యార్ధులకు తల్లి దండ్రులకు అవగాహన కల్పించాలరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వశా అనేది మీ అంతర్గత బలాన్ని మేల్కొల్పడానికి, మీ మనస్సుకు సమతుల్యతను తీసుకురావడానికి ఉపయోగపడుతుందని అన్నారు. మీ శరీరాన్ని శక్తివంతం చేయడానికి రూపొందించబడిన రోజువారీ అభ్యాసం అవసరమని, మిమ్మల్ని దైవిక చైతన్యం విశ్వ శక్తితో కలుపుతుందని తెలిపారు. లోతైన స్వస్థత శాశ్వత శ్రేయస్సును అనుభవించడంలో మీకు సహాయపడుతుందని అన్నారు. అన్ని వయసుల వారికి అనుకూలం,స్వశాను పాఠశాలలు, సమాజాలు,ఇంట్లో అభ్యసించవచ్చని,స్వశాస ప్రయోజనాలు శరీరం, మనస్సు ఆత్మ మధ్య సమతుల్యతను పునరుద్ధరిస్తుందని ,రోజువారీ జీవితానికి శక్తి, శక్తిని పెంచుతుందని అన్నారు. ఆలోచన దృష్టి స్పష్టతను మెరుగుపరుస్తుంది. అంతర్గత శాంతి భావోద్వేగ బలాన్ని పెంచుతుంది. లోపల నుండి సహజ స్వస్థతను ప్రోత్సహిస్తుంది .అట్టడుగు స్థాయిలో స్వశాను పరిచయం చేయడం ద్వారా, పిల్లలు పెద్దలు ఆరోగ్యం, దృష్టి , స్థితిస్థాపకతతో జీవించడానికి సాధనాలను మేము అందిస్తామని తెలిపారు. వ్యాయామం కంటే ఎక్కువ , ఇది జీవితాన్ని నిలబెట్టే శక్తి వైద్యం మూలానికి రోజువారీ సంబంధమని, శ్వాస తీసుకోని జీవితాన్ని కొనసాగాంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సక్రిడ్ పత్ ఛైర్మన్ ఉషా, దేవేంద్ర విద్యాలయ కర్పసాండెట్ విజయేందర్‌గౌడ్, వినేయేందర్ గౌడ్,స్వేత, ప్రిన్సిపల్ మాధవిశాస్త్రి,వైస్ ప్రిన్సిపల్ ఉషారాణి, పాఠశాల ఇంచార్జీ ఇబ్బల్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాతియుతంగా జరుపుకోవాలి

## అవగాన కార్యక్రమంలో ఏసీపీ ఎస్.జానకిరెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 21): గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాతియుతంగా, ప్రశాంత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని మహేశ్వరం ఏసీపీ ఎస్.జానకిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎంఎంఆర్ కన్వెన్షన్‌హాల్లో సీఐ కె.సీతారాం ఆధ్వర్యంలో గణేష్ నిర్వహకుల అవగాన కార్యక్రమానికి వివిధ పార్టీల నాయకులు, గణేష్ ఉత్సవకమిటీ నిర్వహకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. పండుగలను ప్రశాంతంగా కులమతాలకతీతంగా శాంతియుతంగా నిర్వహించుకోవాలని, దానికి ప్రజల సహకారం, ప్రజాప్రతినిధుల సూచనలు, పోత్సాహం ఎంతో అవసరమని అన్నారు. మండప నిర్వహకులు ముందస్తుగా పోలీసుల అనుమతి తీసుకోవాలని, మండపాలలో నాణ్యమైన వైర్లతో విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చూసుకోవాలని,గణేష్ నవరాత్రులు నిర్వహించే ప్రధానమైన మండప పరిసరాలలో సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో తాహసీల్దార్ కె.గోపాల్, ఎంపీడీవో సరిత, విద్యుత్ ఏఈ వేణుగోపాల్‌రెడ్డి, ఆర్‌అండ్‌బీ ఏఈ రవి, ఫైర్ స్టేషన్ అధికారి నాగార్జున, మెడికల్ ఆపీసర్ సుల్తానా, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాడ్గుల మండలంలో నేటి నుండి పనుల జాతర కార్యక్రమం

- ఎమ్ఎన్ఆర్ ఈజిఎస్ ద్వారా రూ. 130.55 లక్షలతో చేపట్టిన, చేపట్టబోయే వివిధ అభివృద్ధి పనులకు భూమిపూజ, ప్రారంభోత్సవాలు
- పనుల జాతర వివరాలు వెల్లడించిన మాడ్గుల ఏపిఓ నర్సింగ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 21): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల 22 నుండి మాడ్గుల మండలంలోని అన్ని గ్రామపంచాయతిలలో పనుల జాతర కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మహత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పధకం సహాయ ప్రాజెక్టు అధికారి నర్సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా మహత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పధకం 2025 ద్వారా ఒక కోటి 30లక్షల 55వేల రూపాయల నిధులతో చేపట్టిన, చేపట్టబోయే పనులకు భూమిపూజ, ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. ఈ మేరకు పనుల జాతర కార్యక్రమ వివరాలను ఏపిఓ నర్సింగ్ వివరిస్తూ మహత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పధకం ద్వారా చేపట్టిన, చేపట్టబోయే అభివృద్ధి పనుల్లో భాగంగా వనమహోత్సవంలో చెట్లు నాటుట, పశవుల పాకల నిర్మాణం, భూమి అభివృద్ధి పనులు, పండ్లతోటల పెంపకం, నీటికుంటలు, ఇంకుడుగుంతల నిర్మాణాలు తదితరాలకు పనుల జాతర కార్యక్రమంలో భూమిపూజ, ప్రారంభోత్సవాలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామపంచాయతిల ప్రత్యేక అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు, గ్రామస్థులతో పాటు పంచాయతి కార్యదర్శులు, ఎమ్ఎన్ఆర్ఈజిఎస్ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొని విజయవంతం చేయాలని ఏపిఓ నర్సింగ్ కోరారు. ఈమేరకు పనుల జాతర కార్యక్రమ వివరాలను గురువారం ఆయన మేజర్‌న్యూస్‌తో వెల్లడించారు.

# బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయడం కాల్చడం నిషేధం : బిజెఎంసి కమిషనర్



గండిపేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 21)బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బహిరంగ ప్రదేశాల్లోచెత్త ను వెయ్యడం, కాల్చడం నిషేధమని కార్పొరేషన్ కమిషనర్ బి శరత్ చంద్ర అన్నారు. గురువారం హైదర్ షాకోట్ ప్రభుత్వ పాఠశాలలో కమిషనర్ వివిధ కాలనీ లోని ప్రజలకు మరియు ఆర్పీ, ఓబి లకు చెత్తను కాల్చడం వలన జరిగే అనర్థాల పై అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ మేరకు కమిషనర్ మాట్లాడుతూ. బహిరంగ ప్రదేశాలలో చెత్తను కాల్చడం వలన ఎన్నో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. ప్రజలు తమ ఇంట్లో రోజు వారీ చెత్త ను వేరుచేసి చెత్త సేకరించేఆటో కి ఇవ్వాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్తను కాల్చడం మరియు పారవేయడం నిషేధించబడిందని. ఎవరైనా చెత్తను కాల్చడం మరియు పారవేస్తే వారిపై ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం తగిన జరిమానాలతోపాటు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో టి ఎం సి శ్రీలత , ఆర్పీలు, ఓబి లు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రవిశర్మ



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 21): తెలంగాణ రాష్ట్ర బ్రహ్మణ సేవా సంఘం సమాఖ్య యువజన ఆర్గనెజింగ్ కార్యదర్శిగా షాద్‌నగర్ పట్టణానికి చెందిన సంబరాజు కుమార్ శర్మ (రవిశర్మ) ఎన్నికయ్యారు. గురువారం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన బ్రాహ్మణ సేవా సమాఖ్య సర్వసభ్య సమావేశంలో రవిశర్మను కమిటీ ఎన్నిక చేసింది. షాద్‌నగర్ పట్టణంలోని శివమారుతి ఆలయంలో పురోహితునిగా పూజలందిస్తున్న రవిశర్మ గతంలో బ్రాహ్మణ సేవా సమాఖ్య షాద్‌నగర్ డివిజన అధ్యక్షుడిగా, రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా సంఘానికి సేవలందించారు. సమాజసేవలో ముందుండే రవిశర్మ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర యువజన ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎంపిక కావడం పట్ల బ్రాహ్మణులతో పట్టణ ప్రజలు అబినందనలు తెలియజేశారు.

## కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఉన్నా..

# అక్రమ ప్రవేశాలు

● చెట్లు నరికివేత ● పోలీసుల నిర్లక్ష్యం

● బాధిత రైతు మల్లేపల్లి నరసింహ కుమారుడు హరికృష్ణ ఆవేదన

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఆగస్టు 21):** “మాకు పోలీసులు ఉన్నతాధికారులు న్యాయం చేయాలి” అని నారాయణపూర్ గ్రామ రైతులు గురువారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ వద్ద జిల్లా మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు.మల్లేపల్లి నర్సింహులు కుటుంబం వారసత్వ భూమిపై సాగుతున్న వివాదం మళ్లీ భగ్గుమంది. బాధిత రైతుల వివరాల ప్రకారం, తాతల కాలం నుండి వారసత్వంగా వచ్చిన భూమి మూడు చింతలపల్లి మండల అనంతారం గ్రామ సర్వే నంబర్లు 94, 97లో తమ పేర్లపై పట్టా ఉన్నప్పటికీ, మల్లేపల్లి నాగరాజు, లక్ష్మయ్యలు తప్పుడు పత్రాలతో భూమిని అక్రమంగా కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపించారు.

**కోర్టు ఆదేశాలు విస్మరించి...**

2024లో మేడ్చల్ కోర్టు ఇంజక్షన్ ఆదేశాలు (C.A. No.7449/2024), (O.S. No.197/2024) ప్రకారం నాగరాజు-లక్ష్మయ్యలు రైతు నర్సింలు పొలంలోకి ప్రవేశించరాదని తీర్పు ఇచ్చింది. కానీ 2024 అక్టోబర్ 27న హరికృష్ణపై దాడి చేసి, ఫెన్సింగ్ ధ్వంసం చేసిన ఘటనపై శామీర్పేట్ పీఎస్‌లో FIR (741/2024) నమోదు అయ్యింది. అనంతరం పోలీసులు ఛార్జ్‌షీట్ (732/2024)ను కూడా దాఖలు చేశారు.గత జూన్ 24న రాత్రి మళ్లీ నాగరాజు దుండగులతో కలిసి భూమిలోకి చొరబడి హద్దురాళ్లు, ఫెన్సింగ్ ధ్వంసం చేశారని రైతులు తెలిపారు. దీనిపై FIR (575/2025) నమోదు కాగా దర్యాప్తు కొనసాగుతోంది.

**చెట్ల నరికివేత – మీటర్ ధ్వంసం**

2025 జూలై 2న సైబరాబాద్ డీసీపీ జోక్యం చేసుకొని, 15 రోజులు ఎవరూ పొలంలోకి వెళ్లరాదని ఆదేశించినా, మరుసటి రోజే నాగరాజు తన అనుచరులతో కలిసి దాదాపు 200కి పైగా మామిడి, జామ, కొబ్బరి, సీతాఫల చెట్లను నరికివేసి, ఎలక్ట్రిక్ మీటర్ (No. NRI05254245839)ను ధ్వంసం చేశారని ఆరోపించారు. జూలై 10న మళ్లీ భూమిలోకి చొరబడి గేటు పగలగొట్టి గోడ కట్టే ప్రయత్నం చేశారని, వెంటనే హరికృష్ణ 100కు కాల్ చేసినా పట్టాదారుడిపైనే ఎఫ్ఐఆర్ నమోదు కావడం తమను కలవర పరిచిందని రైతులు తెలిపారు. మరుసటి రోజు జూలై 11న మరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి, నర్సింహులు కుటుంబ సభ్యులను భూమిలోకి వెళితే బాగుండదని పోలీసులు హెచ్చరించారని, దాంతో తీవ్ర భయాందోళనకు గురవుతున్నామని వారు వాపోయారు.

**“మా భవిష్యత్తే ధ్వంసమవుతోంది”**

“మా పొలంలోని వందలాది చెట్లను నాశనం చేశారు. కోర్టు ఆదేశాలు ఉన్నా పోలీసులు చర్యలు తీసుకోవడం లేదు. నాగరాజు బహిరంగంగా బెదిరిస్తున్నాడు. మా పంటలనే కాదు, మా భవిష్యత్తును కూడా ధ్వంసం చేస్తున్నారు” అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.



జిల్లా మీడియాకు సమస్య విణ్ణవించుకుంటున్న మల్లేపల్లి నర్సింలు తనయుడు హరికృష్ణ

**పట్టాదారులపై కేసులు – దుండగుడికి వంతెన?**

అసలైన పట్టాదారులపై కేసులు నమోదు చేస్తూ, కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా భూమిలోకి చొరబడిన నాగరాజును కాపాడుతున్నట్లుగా పోలీసులు వ్యవహరిస్తున్నారని కుటుంబ సభ్యులు మీడియాతో వాపోయారు.

**ఉన్నతాధికారుల జోక్యం కోరుతూ...**

“మా సమస్యలను స్థానిక పోలీసులు పట్టించుకోవడం లేదు. కోర్టు ఆదేశాలు కూడా అమలు చేయడంలేదు. అందువల్ల సైబరాబాద్ పోలీసు కమిషనర్, రాష్ట్ర డీజీపీలు జోక్యం చేసుకుని మాకు న్యాయం చేయాలి” అని బాధిత రైతు మల్లేపల్లి నర్సింలు కుటుంబం విజ్ఞప్తి చేసింది.

# యాలాల పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ

## చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితాదేవి

**యాలాల మేజర్ న్యూస్:(ఆగస్టు 21)**

పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితాదేవి ఆసుపత్రిలో ఉన్న అన్ని రకాల రిజిస్టర్స్ రికార్డులను తనిఖీ చేశారు.వర్షాలు ఎక్కువగా కురుస్తుండటం వల్ల సీజనల్ వ్యాదులపట్ల ఆరోగ్య ఉపకేంద్రం సిబ్బంది ఏఎన్ఎంలు అప్రమత్తంగా ఉండాలని, ప్రతిరోజూ ఆశ కార్యకర్తలు ఫీవర్ సర్వే చెయ్యాలని తెలిపారు. మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా టైఫాయిడ్ మొదలగు వ్యాధుల పట్ల ఏ మాత్రం అనుమానం కలిగిన వెంటనే,సూపర్వైజర్ సిబ్బందికి తగు సమాచారం అందించాలని సూచించారు. సూపర్వైజర్ సిబ్బందికి సమాచారం అందిన వెంటనే వారు క్షేత్ర స్థాయి పర్యటనలు జరిపి వెంటనే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఆసుపత్రిలో ప్రతి రూమ్ తిరుగుతూ పలు సూచనలు చేశారు.ల్యాబ్‌లో ప్రజలకు ఎన్ని రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని లాబ్ టెక్నీషియన్ భారతిని అడుగగా 154 రకాల వ్యాధులకు సంబంధించిన పరీక్షలు చేస్తున్నామని చెప్పారు.డెలివరీ రూమ్ ను కూడా పరీక్షించి దీనిని వాడుకలోకి తీసుకురావాలని కాన్పులు ఇక్కడే చెయ్యాలని తెలిపారు.అప్పుడే ఆసుపత్రికి దగ్గు దమ్ముతో వచ్చిన 70 సంవత్సరాల పేషెంట్ ను స్వయంగా డిఎంహెచ్ఓ పరీక్షించి టీబీ పరీక్షలు చేయాలని లాబ్ టెక్నీషియన్ భారతిని ఆదేశించారు,ఈ కార్యక్రమంలో పల్లె దవాఖానా డాక్టర్ ప్రవంతి పీహెచ్ఎన్ విజయ సుశీల సూపర్వైజర్ శోభారాణి ఏఎన్ఎం శ్రీదేవి జగదీశ్వరీ సంగీత తదితరులు పాల్గొన్నారు...



# పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయడం అభినందనీయం

### అంతారం ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హన్మంతు

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 21):** గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పేద విద్యార్థుల విద్యాభివృద్ధికై కృషి చేయడం అభినందనీయమని అంతారం ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయుడు హన్మంతు అన్నారు. గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని అంతారం ప్రాథమిక పాఠశాలలో గ్రామీణ ప్రాంతంలో నుండి చదివి పట్టణ ప్రాంతంలో స్థిరపడిన కొంతమంది ప్రభుత్వ ఉద్యోగుల బృందం విద్యార్థులకు ఉచితంగా పెన్నులు, పెన్సిల్, పాడ్స్, కలర్ పెన్సిల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న




పేద విద్యార్థులు చక్కగా చదివి భవిష్యత్తు తరానికి దిక్సూచిగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగుల బృందం సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం దగ్గుల వెంకటయ్య, లావణ్య, కవిత, శ్రావణి, రోహిన్ కుమార్, వెంకటయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తాండూరు మున్సిపల్ కమిషనర్‌గా

# బాధ్యతలు చేపట్టిన యాదగిరి

● ఎన్నో అవినీతి ఆరోపణలతో బదిలీపై వెళ్ళిపోయిన ఇంచార్జి కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి



**తాండూరు మేజర్ న్యూస్(ఆగస్ట్ 21):** తాండూరు మున్సిపల్ కొత్త కమిషనర్‌గా బి.యాదగిరి గురువారం సాయంత్రం పదవి బాధ్యతలు చేపట్టారు.ఇక్కడ కమిషనర్‌గా కొనసాగిన విక్రమ్ సింహారెడ్డి ఎట్టకేలకు బదిలీపై వెళ్లిపోయారు.గత మున్సిపల్ కమిషనర్‌గా వ్యవహరించిన విక్రమ్ సింహారెడ్డి పై ఎన్నో అవినీతి ఆరోపణలు వచ్చినప్పటికినికి కొందరు నేతల అండాతో ఇక్కడనే ఉండి రకరకాల అవినీతి అక్రమాలకు తెరలేపారు.ఇష్టం వచ్చిన రీతిలో అవినీతి అక్రమాలకు పాల్పడ్డట్టు సర్వత్రా విమర్శలు ఉన్నాయి. ఎట్టకేలకు ఇటీవలనే మున్సిపల్ ఉద్యోగి రమేష్ ఏసీబీ అధికారులకు పట్టుబ డడం ఇందులో విక్రమ్ సింహారెడ్డి పాత్ర కూడా ఉన్నట్టు ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో ఎట్టకేలకు బదిలీ వేటు వేశారు.దీంతో కొత్త కమిషనర్‌గా యాదగిరి బాధ్యతలు చేపట్టారు.బాధ్యతలు చేపట్టిన వెనువెంటనే మున్సిపల్ లోని ఇంజనీరింగ్,టౌన్ ప్లానింగ్ వార్డు ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతిఒక్కరు ముందుకు రావాలని,ఎలాంటి నిర్లక్ష్యం చేసిన చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు.

# తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డినీ కలిసిన కొత్త కమిషనర్ యాదగిరి

● మర్యాద పూర్వకంగా కలిసిన కమిషనర్



**తాండూరు మేజర్ న్యూస్ :(ఆగస్టు 21)** తాండూరు మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన నూతన కమిషనర్ యాదగిరి గురువారం నాడు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్ నగరంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆయన కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తాండూరు పట్టణ అభివృద్ధి కోసం కృషి చేయాలి అని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నడుచుకోవాలి అని పేర్కొన్నారు

# స్వచ్ఛందంగా ఇన్వెంటర్ పంపిణీ




**కీసర,మేజర్ న్యూస్,(ఆగస్టు 21):**కీసర ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రికి కీసరగుట్ట మాజీ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు రాగుల రమేష్ ముదిరాజ్ ఇన్వెంటర్ ని అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యుత్ అంతరాయం కలిగినప్పుడు రోగుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తాను ఈ సహాయం చేసినట్లు ఆయన తెలిపారు. అడిగిన వెంటనే మానవత్వంతో ముందుకువచ్చి సహాయం చేయడంపై ఆసుపత్రి వైద్యురాలు డా.మనుజ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో నేతలు పండుగ రాజలింగం, కర్రె గణేష్, ఎర్రోల సాయిలు, రాగుల కిషోర్, ఆర్‌సిఎం ప్రకాష్ పలువురు పాల్గొన్నారు.

# అంటువ్యాధులు ప్రభలకుండ ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలి

▶▶ ముచ్చింతల్ జిమ్స్ మెడికల్ కళాశాల వైద్యుల ఆధ్వర్యంలో నర్సప్పగూడలో ఉచిత వైద్య శిబిరం

▶▶ ప్రజలకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేసిన ఆసుపత్రి వైద్యులు





నందిగామ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 21):వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రభలకుండ ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని ముచ్చింతల్ జిమ్స్ మెడికల్ కళాశాల, ఆసుపత్రి వైద్యులు డాక్టర్ విరాజ్‌కుమార్ కోరారు. వ్యక్తిగత పరిశుభ్రత, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవడం ద్వారా చాలవరకు అంటువ్యాధులు ధరిచేరకుండ నియంత్రివచ్చని ఆయన పేర్కొన్నారు. నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలోని గోవిందు పోచయ్య కాలనీలో గురువారం జిమ్స్ మెడికల్ కళాశాల, ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా గ్రామానికి చెందిన 65మందికి ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం ఆసుపత్రి వైద్యులు డాక్టర్ విరాజ్‌కుమార్ మాట్లాడుతూ అంటువ్యాధుల పట్ల జాగ్రత్తలు వివరించారు. వర్షాకాలంలో వ్యాధులు చాలవరకు దోమల ద్వారా సంక్రమిస్తాయని, దోమలు వ్యాప్తి చెందకుండ ప్రజలంతా అప్రమత్తంగా వుండాలని కోరారు. అంటు వ్యాధులు, పోషకాహార రుగ్మతలను పరిష్కరించడంలో హోమియోపతి యొక్క ప్రయోజనాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమం ఆసుపత్రి వైద్యబృందం డాక్టర్ విష్ణుబాంధవి, డాక్టర్ సుష్మ, ఇంటర్న్ పూజ, ఇంటర్న్ శివాని, సన్యాసి నాయుడులతో పాటు కాలనీకి చెందిన సోషల్ వర్కర్ దినేష్ కుమార్, చౌబె , కాలనీవాసులు పాల్గొన్నారు.

# తల్లితండ్రులతో సమానంగా వృద్దులను చూసుకోవాలి

## కమ్మదనం గురుకులంలో వృద్దుల దినోత్సవం






షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 21) : ప్రతి ఒక్కరు తమను కన్న తల్లితండ్రులతో సమానంగా సమాజంలో ఉన్న ప్రతి ఒక్క వృద్ధులను గౌరవించుకోవాలని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ విద్యుల్లత సూచించారు. గురువారం కమ్మదనం గ్రామ పరిధిలో గల సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ విద్యుల్లత సహకారంలో వైస్ ప్రిన్సిపల్ శ్యామల, జూనియర్ ప్రిన్సిపల్ వైజె సుజన్న ఆధ్వర్యంలో విద్యార్థులచే వృద్దుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చెందిన వారి అమ్మమ్మ, తాతలను పాఠశాలకు ఆహ్వానించి విద్యార్థులచే వారిని సత్కరించారు. అనంతరం ప్రిన్సిపల్ విద్యుల్లత కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఉద్యోగాల పేరిట, గృహ సంబంధమైన వివాదాల కారణంగా ప్రేమ ఆప్యాయతలు కరువై వృద్దులు చాలా వరకు కుటుంబాలకు దూరంగా ఉంటున్నారని అన్నారు. అమ్మ, నాన్నా అనే పిలుపుకు దూరమై చాలా మంది వృద్దులు అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాత తరాల వారితో మంచి సంబంధాలు కలిగి ఉండటం ద్వారా యువత అమూల్యమైన విలువలు నేర్చుకునే అవకాశం ఉందన్నారు. నేటి సమాజంలో వృద్దులను ఆదరిస్తూ వారికి అండగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. వృద్దులు పిల్లలతో సమానమని, వారు తమ పిల్లల భవిష్యత్ కోసం ఎన్నో ఆనంద సమయాలను త్యాగం చేసి ఉంటారన్నారు. అలాంటి వారిని సంతోష పెట్టడం మనందరి బాధ్యత అని తెలిపారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ద్వారానే సమాజంలో విలువలు పెరుగుతాయని, వృద్దులను నిర్లక్ష్యం చేయకుండా నిరంతరం వారిని గౌరవించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల, పాఠశాల ఉపాధ్యాయులతో పాటుగా విద్యార్థినిలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## నార్సింగి మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీకి బలమైన క్యాడర్ ఉన్న నడిపించే లీడర్ లేక రోజురోజుకు దిగజారుతున్న పార్టీ

▶▶ ప్రజల్లో పార్టీ పై అభిమానం ఉన్న దాన్ని అవకాశంగా మార్చుకోలేకపోతున్న నాయకులు ▶▶ సొంతం పార్టీ నాయకులు ఒకరిపై ఒకరు బహిరంగనే ఆరోపణలు చేసుకుంటున్నారు ▶▶ కొంతమంది నాయకులు ఒంటెద్దు పోకడతో పార్టీ మనుగడనే ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉందని అంటున్న సీనియర్లు

గండిపేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 21)నార్సింగి మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీకి బలమైన క్యాడర్ ఉన్న నడిపించే లీడర్ లేక రోజు రోజుకు పార్టీ బలహీనపడుతుందని సొంత పార్టీ నాయకులే బహిరంగంగా ఆరోపణలు చేస్తున్నారు. పార్టీ లోని కొంతమంది నాయకులు ఒంటెద్దు పోకడతో ఈ పరిస్థితి నెలకొందని సీనియర్లు ఆరోపిస్తున్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ , మణికొండ మున్సిపా లిటీలలో నిత్యం ఏదో ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, ప్రభుత్వం పై పోరాటం చేస్తూ బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా ప్రజలకు అండగా ఉంటామని భరోసాను కల్పించే ప్రయత్నం చేస్తుంటే. నార్సింగి మున్సిపాలిటీ లో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకపోగా. ఎవరైనా కార్యకర్తలు నాయకులు ముందుకు వచ్చి ప్రభుత్వంపై పోరాటం చేస్తుంటే వారికి సహకరించకుండా అనుకుంటున్నారని మండిపడుతున్నారు. అయితే ఇదే అదునుగా భావిస్తున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు చురుగ్గా తమ రాజ కీయ అస్త్రాలకు పదును పెడుతు ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లో పార్టీకి పూర్వం వైభవం తీసుకురావడానికి అహర్నిశలు కార్తీక్ రెడ్డి శ్రమిస్తుంటే. నార్సింగి మున్సిపాలిటీలో మాత్రం దానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారు. పార్టీ కి సంబంధించి జరుగుతున్న కార్యక్రమాలు తమకు సమాచార కూడా ఇవ్వడం లేదని కార్యకర్తలు మండిపడుతున్నారు. బీఆర్ఎస్ పార్టీని అసలు మున్సి పాలిటీలో లేకుండా చేసేందుకు కుయుక్తులు పన్నుతున్నారని దానికి అనుగుణంగానే ప్రస్తుతం ఉన్న నాయకుల వ్యవహార శైలి చూస్తే ఆ అనుమానాలకు బలం చేకూరేలా ఉందని అంటున్నారు. సొంత పార్టీ నాయకుల కన్నా కాంగ్రెస్ పార్టీ నాయకులతో సన్నిహితంగా ఉంటున్న బిఆర్ఎస్ పార్టీ అగ్ర నాయకుడు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు దూకుడుగా నార్సింగి మున్సిపాలిటీలో పావులు కదుపుతుంటే బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాత్రం నిద్రమత్తులో ఉన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్, బీజేపీలను తట్టుకొని నిలబడుతుందా అనే సందేహం తలెత్తుతుంది అని సొంత పార్టీ నాయకులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల సమీపిస్తున్న క్రమంలో రోజురోజుకు స్థానిక కేడర్లో టెన్షన్ వాతావరణం నెలకొంది. ఇప్పటికైనా రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పటోళ్ల కార్తిక్ రెడ్డి నార్సింగి మున్సిపాలిటీ పై దృష్టి సారించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులు కోరుకుంటున్నారు.

## నేడు అన్ని గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించాలి

– ఇంఛార్జి ఎంపిడివో ఎం గణపతి



కొందుర్గు, మేజర్ న్యూస్(ఆగస్టు21): పనుల జాతర సందర్భంగా నేడు (శుక్రవారం) అన్ని గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించాలని గురువారం ఇంఛార్జి ఎంపిడివో ఎం గణపతి సూచించారు. మండంలోని అన్ని గ్రామాల్లో ఈ ఆర్థిక సంవత్సరం కొత్తగా చేయాల్సిన పనులను గుర్తించడం జరిగిందని, వాటిలో మంజూరైన పనులను ప్రజా ప్రతినిధులచే ప్రారంభింపజేయాలని తెలిపారు. అన్ని గ్రామాల ప్రత్యేకాధికారులు గ్రామ సభల్లో పాల్గొనాలని, పనుల జాతరలో భాగంగా కొందుర్గు మండలంలోని 22 గ్రామ పంచాయితీల్లో 22 కొత్త పనులు మంజూరు అయ్యాయని వివరించారు. మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని, మండలానికి మొత్తం 495 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, ఇందులో 378 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, 143 ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో మొదటి విడిత లక్ష రూపాయలు జమ అయ్యాయని, మండల పరిధిలోని పాత ఆగిర్యాలలో రెండు ఇందిరమ్మ ఇండ్లు, ఉమ్మెంత్యాలలో రెండు ఇందిరమ్మ ఇండ్లు, మండల కేంద్రంలో మూడు ఇందిరమ్మ ఇండ్లు, మొత్తం 7 ఇందిరమ్మ ఇండ్లు లెంటల్ లేవల్ వరకు నిర్మాణాలు జరిగినట్లు ఇంఛార్జి ఎంపిడివో తెలిపారు. లెంటల్ లేవల్ వరకు నిర్మాణాలు జరిగిన ఇండ్ల లబ్దిదారులకు రెండో విడిత నిధులు కూడా లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ కానున్నాయని వివరించారు.

## దొడ్లపహాడ్‌లో ఘనంగా కంఠమహేశ్వర, పోచమ్మ బోనాలు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 21): మాడ్గుల మండలం దొడ్లపహాడ్ గ్రామంలో గురువారం కంఠమహేశ్వరస్వామి, పోచమ్మదేవత బోనాల ఉత్సవాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. బోనాల ఉత్సవాల నేపధ్యంలో హైద్రాబాద్‌తో పాటు వివిధ ప్రాంతాల్లో నివాసాలు ఉంటున్న గ్రామస్తులు స్వగ్రామానికి చేరుకోవడంతో దొడ్లపహాడ్‌లో సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా జై గౌడ కమిటి ఆధ్వర్యంలో పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు కంఠమహేశ్వరస్వామి, పోచమ్మ దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు ప్రత్యేకంగా అలంకరించిన బోనం కుండలతో నైవేద్యాన్ని తీసుకొని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా ఆయా ఆలయాలకు చేరుకొని నైవేద్యం సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జై గౌడ కమిటి నాయకులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, భక్తులు, నాయకులు పాల్గొన్నారు.

## సింక్రోని గ్లోబల్ ఐటీ సొల్యూషన్స్‌కి ప్రతిష్టాత్మక అవార్డు

హైదరాబాద్, మేజర్ న్యూస్: సింక్రోని గ్లోబల్ ఐటీ సొల్యూ షన్స్ సంస్థ వ్యవస్థాపకుడు %౮% సీఈఓ శ్రీ భాను ప్రసాద్ కొంగల గారి నాయ కత్వంలో, "బెస్ట్ ఇన్నోవేటివ్ %ూ×% సొల్యూషన్స్ ఇన్ ఎడ్టెక్ ఎక్సలెన్స్" అవార్డును అందుకుంది. ఈ అవార్డు 2025లో హైదరాబాద్‌లో జరిగిన 11వ ఎడ్యుకేషన్ లీడర్స్ కాన్‌క్లేవ్ %౮% అవార్డ్స్ లో ప్రదానం చేశారు. ఐసీఫై గ్రూప్, అనురాగ్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రతిష్టాత్మక సమావేశంలో విద్యా రంగానికి చెందిన ప్రముఖులు, మార్గదర్శకులు, ఇన్నోవేటర్స్ పాల్గొన్నారు. %ఖ% యూనివర్సిటీ ప్రో-చాన్స్‌లర్ డాక్టర్ కె.ఎస్. జగన్నాథ్ రావు గారి చేతుల మీదుగా ఈ అవార్డు ప్రదానం జరిగింది ఈ సందర్భంగా శ్రీ భాను ప్రసాద్ కొంగల మాట్లాడుతూ "ఈ అవార్డు మా టెక్నాలజీ ఇన్నోవేషన్‌కే కాకుండా, %ూ×% ఆధారిత విద్యా పరిష్కారాల ద్వారా ప్రపంచవ్యాప్తంగా విద్యను మార్చు తేవాలనే మా లక్ష్యానికి ఇచ్చిన గుర్తింపు.

## సికింద్రాబాద్-శామీర్‌పేట్ ఎలివేటెడ్ కారిడార్
# భూసేకరణపై వీడియో కాన్ఫరెన్స్

● ప్రభావితులకు ఆర్అండ్ఆర్ పాలసీ ప్రకారం పరిహారం ● హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్



జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అదనపు కలెక్టర్..

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(ఆగస్టు 21):** సికింద్రాబాద్ నుండి శామీర్‌పేట్ వరకు నిర్మించనున్న ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్ట్‌లో భూసేకరణ పురోగతి పై హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో మెట్రోపాలిటన్, హైదరాబాద్, మేడ్చల్ జిల్లా అధికారులతో కలిసి పరిస్థితిని సమీక్షించారు. భూసేకరణలో ఇళ్లు, స్థలాలు కోల్పోయే వారికి ఆర్అండ్ఆర్ పాలసీ ప్రకారం తగిన పరిహారం అందించాలని, అవసరమైతే ప్రత్యామ్నాయ గృహాలను కూడా కల్పించాలని ఆయన సూచించారు.

అల్వాల్‌లోని సత్యా అపార్ట్‌మెంట్ నివాసులకు కలిగే నష్టాన్ని సమగ్రంగా అంచనా వేసి నివేదిక సమర్పించాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు.



హైదరాబాద్ నుంచి విడియో కాన్ఫరెన్స్‌లో హెచ్ఎండీఏ కమిషనర్

శామీర్‌పేట్‌లో భూసేకరణ క్రమంలో సాయిబాబా ఆలయం ప్రాంగణం ప్రభావితమవు తున్నందున, మరొక చోట స్థలాన్ని కేటాయించి గుడి నిర్మాణానికి గ్రామస్తులను ఒప్పించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. అదే విధంగా ప్రభుత్వ కార్యాలయాలకు అవసరమైన స్థలాన్ని గుర్తించి వివరాలు తెలియజేయాలని ఆదేశించారు. భూసేకరణ కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి పాల్గొని అవసరమైన వివరాలను కమిషనర్‌కు అందించారు. ఎస్డీసీ డిప్యూటీ కలెక్టర్ మాలతి, అల్వాల్, శామీర్‌పేట్ మండల తహసీల్దార్లు కూడా సమావేశానికి హాజరయ్యారు.

## తాండూరు కోర్టు న్యాయస్థానం పెద్ద సంఖ్యలో
# మందుబాబులకు బిగ్ షాక్ ఇచ్చింది...

● మద్యం సేవించి బైకులు నడిపిన ఇద్దరు జైలుకు,మరో 78 మందికి జరిమానాలు. ● శిక్షలు విధించిన అసిస్టెంట్ కలెక్టర్ శ్రీహర్ష చౌదరి. ● వివరాలు వెల్లడించిన తాండూరు టౌన్ సీఐ సంతోష్ కుమార్.

**తాండూరు ,మేజర్ న్యూస్(ఆగస్ట్ 21):** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి మద్యం సేవించి వాహనాలు నడిపిన పలువురికి గురువారం నాడు జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ మరియు తాండూరు కోర్టు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఐన శ్రీహర్ష చౌదరి పలువురికి జైలు శిక్ష తోపాటు జరిమానాలు విధించారు.ఇందుకు సంబంధించిన వివరాలను తాండూరు టౌన్ పోలీస్ స్టేషన్-స్టేషన్ హౌస్ ఆఫీసర్(ఎస్హెచ్ఓ) సంతోష్ కుమార్ వెల్లడించారు.ఇటీవల తాండూరు టౌన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనికీల్లో పలువురు వ ట్టు బ డ్డా ర యా. వీ రి పై కేసును నమోదు చేసి తాండూరు కోర్టులో ప్రవేశపెట్టారు.ఇందుకు సంబంధించి వికారాబాద్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ మరియు తాండూరు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న హర్ష చౌదరి మందుబాబులకు బిగ్ షాక్ ఇచ్చారు.ప్రభుత్వ నిబంధనలు విస్మరించి ప్రవర్తించిన పెద్దేముల్ మండలంలోని మంబాపూర్ గ్రామానికి చెందిన గొర్ల స్టాలిన్ మరియు తాండూరు మండలం ఎల్మెకన్యా గ్రామానికి చెందిన శ్రీనివాస్ కు రెండు రోజుల జైలు శిక్ష తోపాటూ ఒక్కొక్కరికి మూడు వేల రూపాయలు జరిమానా విధించారు.అలాగే అతిగా మద్యం సేవించి



వాహనాలు నడిపిన మరో 78 మందికి ఒక లక్ష నలపై మూడు వేల రూపాయల జరిమానా విధించారు. ఇదిలా ఉండగా ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపినా అలాగే ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించని వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుంది అని సీఐ సంతోష్ కుమార్ పేర్కొన్నారు.ప్రభుత్వ నిబంధనలు ఎవరు ధిక్కరించినా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని సీఐ సంతోష్ కుమార్ కోరారు.

# ముదిరాజ్ సంఘానికి రాజకీయం రంగు రుద్దకండి

### పి.వెంకటేశ్ ముదిరాజ్

**మర్పల్లి మేజర్‌న్యూస్ (ఆగష్టు21)** ముదిరాజ్ సంఘానికి రాజకీయం రంగు రుద్దుతూ ముదిరాజ్‌ల ఐక్యతను దెబ్బతీయాలనీ కొందరు పన్నాగాలు పన్నవచ్చు కాని ముదిరాజ్‌లు వాటిని పట్టించు కోకుండా ఐకమత్యంగా ఉండాలనీ రాజకీయంకు దూరంగాఉండి ఏపార్టీకికి సంబందం లేదనీ ముదిరాజ్‌లను ఐకమత్యం కోసం సంఘం ఏర్పడింద నీ ఆయన పేర్కోన్నారు.మర్పల్లి మండలంఓని పీలిపురం గ్రామంలో మండల కమిటి అధ్యకక్షులు పి.వెంకటేశ్, ప్రధాన కార్యదర్శులు, మధూకర్, వైస్ ప్రసిడెంట్స నాగడపల్లి శ్రీనీవాస్,పంతులు బావి శ్రీనీవాస్, కల్గోడ వెంకటేశం, కుడుగుంట కృష్ణల ఆధ్వర్యంలో ముదిరాజ్ కమిటిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..

ముదిరాజ్‌ల ఐకతకతోనే ఉండాలనీ ఎవ్వరు ఏపార్టీలలో ఉన్న సరే కాని కులం వరకు వస్తే అందరు కలసి ఉండలనేది మా ఆశయమని వారు పేర్కోన్నారు. పార్టీలకు అతీతంగానే ఈ ముదిరాజ్ సంఘం ఏర్పాటు చేయడం జరిగిందనీ రాజకీయంగా ఎవ్వరు ఎక్కడ నుండిఅయిన పాలోగన వచ్చుననీ వారు సూచిచారు.ముదిరాజ్‌లు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలన్నదే సంఘం ముఖ్య ఉద్ధేశమని వారు తెలిపారు. రామాపూరం ముదిరాజ్ కమిటి అద్యక్షులుగా అలుగోల రమేశ్,ఉపాద్యక్షులుగా గోనెల లక్ష్మయ్య, గోనెల సంగన్న భోయినిప్రభు,బంటు గోపాల్, దుర్గనొన్నళ్ళ జర్నయ్య,తుమ్మలపల్లి నవీన్‌కుమార్, గోనెల చిరంజీవి,ఉపాద్యక్షులు గడ్డల నర్సిం ములులు పాల్గోన్నారు.


ముదిరాజ్‌లను సన్మానిస్తున్న దృశ్యం

## విద్యార్థులు చక్కగా చదివి
# ఉన్నత శిఖరాలకు ఎదగాలి

### బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్


విద్యార్థులకు టై, బెల్టులు అందిస్తున్న బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 21):**విద్యార్థులు చక్కగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కుల్కచర్ల బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్ అన్నారు. గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలోని అంగడి బజార్ ప్రాథమిక పాఠశాలలో 112 మంది విద్యార్థుల కు టై, బెల్టులు తన సొంత ఖర్చుతో ఉచితంగా అందించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని చెప్పారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువాతో గుడాల వెంకటేష్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి హబీబ్ అహ్మద్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ కాటన్ పల్లి అంజీలయ్య, సీనియర్ నాయకులు చంద్రలింగం, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు కాట్రావత్ మహేష్ నాయక్, యువ నాయకులు కాటన్ పల్లి ప్రవీణ్, చాకలి లక్ష్మయ్య, శేఖర్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, అధ్యాపకులు రమేష్, శైలజ, శ్రీలత విద్యార్థులు పాల్గొన్నారు.

## రేపటి నుండి కుల్కచర్లలో జోనల్ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 21):** కుల్కచర్ల మండల కేంద్రంలోని బాలుర పాఠశాలలో రేపటి నుండి బాల బాలికలకు అండర్ 14, అండర్ 17 వాలీబాల్ టోర్నమెంట్ మరియు సెలెక్షన్ నిర్వహించడం జరుగుతుందని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయు డు ప్రవీణ్ కుమార్, జోనల్ సెక్రెటరీ ఎండి ఖాజా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ అవకాశాన్ని అర్హత కలిగిన విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించాలన్నారు. 818789130, 9948640187.

## ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేద ప్రజలకు వరం...

### జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి



**శామీర్ పేట,మేజర్ న్యూస్,(ఆగష్టు21):** ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం లాంటిదని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి అన్నారు. తూముకుంట మున్సిపాలిటీకి చెందిన పారానంది సువర్ణ కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 55 వేల చెక్కును గురువారం బాధితురాలికి అందజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి,శ్రీ సీతారామ స్వామి దేవస్థానం ధర్మకర్త గుడీసేని హరికృష్ణ,మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజబోయిన శ్రీనివాస్ యాదవ్,కార్యదర్శి తిగుళ్ల మురళి గౌడ్,కోశాధికారి చింతల నర్సింహా రెడ్డి,మున్సిపల్ కాంగ్రెస్ ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి తిగుళ్ల దర్శన్ గౌడ్,వార్డు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గట్టు ప్రదీప్ కుమార్,మేడ్చల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కత్తి రమేశ్,వార్డు కాంగ్రెస్ఉపాధ్యక్షులు కత్తి భరత్ తదితరులు పాల్గొన్నారు.

# సంగెంలో గంజాయి స్వాదీనం – వ్యక్తి అరెస్టు

- గంజాయి విక్రయాలపై ఉక్కుపాదం మోపుతాం
- కేశంపేట సిఐ నరహరి



పోలీసుల అదుపులో గంజాయి వినియోగిస్తున్న వ్యక్తి

**కేశంపేట, మేజర్‌న్యూస్ (ఆగస్టు 21 ):** గంజాయి, నిషేదిత మత్తు పదార్థాలు వాడినా, నిల్వవుంచి విక్రయాలకు పాల్పడినా వారిపై ఉక్కుపాదం మోపి కఠిన చర్యలు తీసుకుంటామని కేశంపేట సిఐ నరహరి హెచ్చరించారు. గురువారం మండల పరిధిలోని సంగెం గ్రామ శివారులో కూలీ పని చేసుకుంటూ ఉండే ఒడిసా రాష్టానికి చెందిన బిశ్వంత్ మహేర్ గంజాయి వినియోగిస్తుండగా కేశంపేట పోలీసులు అతన్నిఅదుపులోనికి తీసుకున్నారు. నిందితుడి నుండి 46 గ్రాముల గంజాయిని స్వాదీనం చేసుకుని నిందితుడిపై ఎన్డీపిఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా కేశంపేట సిఐ మండల ప్రజలను ఉద్దేశించి పలు సూచనలు చేశారు. గంజాయి, మత్తు పదార్థాల వాడ కం, విక్రయల గురించి తెలిసినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు గ్రామాలలో అద్దె ఇళ్ళ కోసం వస్తే వారి ఆధార్‌కార్డును ఖచ్చితంగా తీసుకోవాలన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా గ్రామాల్లో సంచరిస్తే 100 ద్వారా నేరుగా సమాచారం అందించాలన్నారు. శాంతి బద్రత ల పర్యవేక్షణలో మత్తు పదార్థాల నిర్మూలన ఎంతో ముఖ్యమని ప్రజలంతా పోలీసు వారికి సహకరించాలని కోరారు.



నిందితుడి నుండి స్వాదీనం చేసుకున్న గంజాయి ప్యాకెట్

# మొద్దు నిద్రలో ఇరిగేషన్ అధికారులు..!

- చెరువులు, వాగులు, నాలాలు కబ్జాలపై ఇరిగేషన్ అధికారల మౌనం..?
- ఇష్టానుసారంగా ఎన్‌ఓసీలను జారీ చేస్తున్న వైనం..!
- నీటి వనరుల సంరక్షణలో వికారాబాద్ ఇరిగేషన్ శాఖ అధికారులు వైఫల్యం
- తాజాగా ముసి వాగు కబ్జా..
- ఇరిగేషన్ శాఖ అధికారులపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టాలంటున్న ప్రజలు



కబ్జాకు గురైన మూసి వాగు..

**వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 21):**

వికారాబాద్‌లో ఇరిగేషన్ శాఖ అధికారులు నిర్లక్ష్యం గా వ్యవహరిస్తు న్నారు. వీరి నిర్లక్ష్యానికి ఫలితంగా చెరువులు, వాగులు, నాలాలు కబ్జాలు అవుతున్నా యి. చెరువులు, వాగులు, ప్రాజెక్టులు, కాలువలు వంటి నీటి వనరులను కాపాడే అధికారులు మౌనం వహిస్తున్నారు. అంతేకాకుండా వీటి కబ్జాలకు పాల్పడిన వారిపై ఇప్పటి వరకు ఇరిగేషన్ అధికారులు వారిపై చర్యలు తీసుకున్న పాపాన పోలేదు. చెరువులు, ప్రాజె క్టుల సరిహద్దు లను కచ్చితంగా గ ు ర్తి ం చాల్సి న అధికారులే నిర్లక్ష్యం గా వ్యవహ రిస్తున్నారు. దీంతో అధికారుల ముందే వాటిని కనుమరుగు చేస్తున్నా రు. అలాగే అక్రమాలను అడ్డుకోవడం చెరువులలో, ప్రాజెక్టులలో అక్రమ నిర్మాణాలు, వ్యాపారాలు జరగకుండా చూడటం వీరి బాధ్యత కాని వికారాబాద్ ఇరిగేషన్ అధికారులకు మాత్రం ఇవేవి వర్తించనట్లుగా వ్యవహరిస్తున్నారు.




### సర్పన్‌పల్లి ప్రాజెక్టులో అక్రమాలపై మౌనం

వికారాబాద్‌మండల పరిధిలోని సర్పన్‌పల్లి ప్రాజెక్టులో గత కొన్ని సంవత్స రాలుగా కొనసాగుతున్న అక్రమ రీసార్ట్‌లపై వికారాబాద్ ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకున్న పాపాన పోలేదు. ప్రాజెక్టులో అక్రమంగా బోటింగ్ నిర్వహించడంతో గత నెలలో ఇద్దరు మహిళలు కూడా మృతి చెందారు. వీరి మృతికి కారణం ఇరిగేషన్ అధికారులు కూడా ఒక విధంగా కారణం అనే చెప్పవచ్చు. ముందుగా అక్రమ కొనసాగుతున్న బోటింగ్‌ను నిలిపివేస్తే వారి ప్రాణాలు బలి అయ్యేవి కావు. అంతేకాకుండా సర్పన్‌పల్లి ప్రాజెక్టు వద్ద ఎఫటిఎల్‌ను తొలగించి బఫర్ జోన్ కబ్జాలు చేస్తున్నారు. కాని వారిపై ఎలాంటి చ ర్య లు తీ సు కో క పో వ డ ం గమనార్హం.

### కబ్జా కొరల్లో శివసాగర్ ప్రాజెక్టు

వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని శివసాగర్ ప్రాజెక్టు దాదాపు కబ్జాకు గురైంది. ఈ ప్రాజెక్టు చుట్టు ఎఫ్‌టిల్‌ను తొలగించి కబ్జాలు చేశారు. మరికొందరు చెరువులోనే ఫెన్సింగ్ వేసిన పరిస్థితి దాపురించింది. ఒక వైపు చెరువులో మట్టితో పూడ్చి కబ్జాలు పాల్పడుతున్నారు. అదేవిధంగా చెరువులోకి వచ్చే ప్రధాన నాలాలు కూడా దాదాపు కబ్జా అయ్యాయి. వీటిపై కూడా ఇరిగేషన్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్న సంఘటనలు లేవు.

### కబ్జాకు గురవుతున్న కొంపల్లి చెరవు

కొంపల్లి చెరువు కూడా కబ్జాకు గురవుతుంది. ఆ చెరువును కూడా మట్టితొ పూడ్చి కబ్జాలకు పాల్పడుతున్నారు. చెరువు చుట్టు సరైన విధంగా ఎఫ్‌టిఎల్ కనిపించ కపోవడంతో కబ్జాదా రులు రెచ్చిపోతున్నారు. ఇంత జరుగుతున్న ఇరిగేష న్ అదికారులు మొద్దు నిద్రను వీడటం లేదు..

### తాజాగా మూసి వాగు కబ్జా

వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఆలంపల్లి రెవెన్యూ సర్వే నెంః 499 పక్క నుండే వెళ్లే మూసి వాగు కబ్జాకు గురయ్యింది. వికారాబాద్‌ను నుండి మూసి నదికి వెళ్లే ప్రధాన వాగును ఓ వ్యక్తి కబ్జాకు పాల్పడ్డారు. వాగు పక్కన నిర్మాణాలు చేయాలంటే ఖచ్చితంగా ఇరిగేషన్ శాఖ నుండి ఎన్‌ఓసీ తీసుకోవాల్సి ఉంటుంది.

అధికారులు వాగు నుండి బఫర్ జోన్ స్థలం వదిలేసి నిర్మాణాలు చేయాల్సి ఉంటుంది. కాని ఇక్కడ మాత్రం బఫర్ జోన్ కూడా లేక్కచేయకుండా ఏకంగా సగం వాగును కబ్జా చేసి గోడ నిర్మించడం గమనార్హం. ఇంత జరుగుతున్న ఇరిగేషన్ శాఖ అధికారులు మౌనం వ్యహించడంతో వారిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

ఇరిగేషన్ అధికారులకు ముడుపులు అందడంతో వాగు కబ్జా అయినప్పటికి మౌనంగా ఉన్నరంటూ ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విధంగా అక్రమ నిర్మాణదారులతో పాటు వాగు కబ్జాకు కారణం అయిన ఇరిగేషన్ అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై డిఈని వివరణ కోరగా.. ఆ అక్రమ నిర్మాణంపై ఎంఆర్ఓకు ఫిర్యాదు చేశామని చెప్పడం గమనార్హం.

# నేటి నుంచి గ్రామాభివృద్ధికి పనుల జాతర

- విజయవంతం చేయాలని ఎంపీడీవో సరిత పిలుపు




**కందుకూరు, మేజర్‌న్యూస్( ఆగస్టు 21):** రాష్ట్రంలో గ్రామాభివృద్ధి, ప్రజలకు ఉపాధి కల్పన, పల్లెల్లో మౌళిక సదుపాయాల విస్తరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పనుల జాతర కార్యక్రమాన్ని ప్రారంభించడానికి పూనుకుంది. ఈ మేరకు గురువారం ఎంపీడీవో సరిత ప్రతిక ప్రకటనలో తెలుపుతూ.... రాష్ట్ర ప్రభుత్వ పిలుపుతో గ్రామీణా భివృద్ధి కమీషనర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో పూర్తి అయినపని ప్రారంభించడం,కొత్తగా మంజూరి అయిన కొత్త పనులకు భూమిపూజ చేయడం ప్రారంభించాలని ఎంపీడీవో తెలిపారు. ఉపాధి హమీ నిధుల ద్వారా ఇందిర మహిళ శక్తి మహిళలకు ఉపాధి కల్పించే పనులు, పశువుల పాకలు, ప్రభుత్వ పాఠశాలు,అంగన్వాడీ కేంద్రాలలో టాయిలెట్ల నిర్మాణం,వ్యవసాయ పొలాలకు బాటలు వేయడం, చెక్‌డ్యామ్‌లు,వాటర్ షెడ్‌లు, నర్సిరీల పెంపకం, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ వంటి పనులు ఉంటాయన్నారు. దీనితో పాటు,గత సంవత్సరం ఎక్కువ రోజులు పనిచేసిన(దివ్యాంగుల) కుటుంబాలను గుర్తించి సన్మానించాలన్నారు. గ్రామాలలో నిబద్ధతతో పనిచేసిన ఎంపీడబ్ల్యూ, పారిశుద్ధ్య కార్మికులను గుర్తించి సన్మానించడం, పచ్చదనంలో స్వచ్ఛందంగా పాల్గొని చెట్లు పెంపకంలో బాగస్వామ్యంతో పచ్చదనాన్ని పెంచడానికి తోడ్పాటును అందించిన వ్యక్తులను గుర్తించి సన్మానించాలన్నారు. కార్యక్రమం లో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు, మహిళా సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

# బాధితుడికి రూ.50వేలు అందించిన ప్రతాప్‌రెడ్డి



ఆర్థిక సాయం అందజేస్తున్న ప్రతాప్‌రెడ్డి

**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 21) ః**
ఇటీవల కురిసిన వర్షాలకు చేవెళ్ల మండలం ఆలూర్ గ్రామానికి షాబాద్ పెంటయ్య ఇల్లు కూలిపోవడంతో వారికి తనవంతు సహకారంగా ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి రూ.50వేలు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఇల్లు కూలిపోయిన పెంటయ్య కుటుంబానికి ఎమ్మెల్యే కాలె యాదయ్య ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని హమీ ఇచ్చారని తెలిపారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య నాయకత్వంలో పేదలకు మేలు జరుగుతుందన్నారు. పెంటయ్య కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచులు విజయలక్ష్మినర్సింలు, అనంత్‌రాములుగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదిరెడ్డి, మాజీ ఎంపీటీసీ నరేందర్, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, సిబ్బంది నరేష్, గ్రామస్తులు ఉన్నారు.

# 108 అంబులెన్స్‌ను తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఆగస్టు, 21):**
మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కౌశిక్ ఘట్కేసర్ లో 108 అంబులెన్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంబులెన్స్‌లోని అత్యవసర వైద్య పరికరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ బాధ్యత కాదు... మండపాల నిర్వాహకుల బాధ్యతే...

**● గణపతి మండపాలకు ముందస్తు అనుమతులు తప్పనిసరి ● నాగారంలో నిమజ్జన ఏర్పాట్లపై సమన్వయ సమావేశం నిర్వహించిన మున్సిపల్ కమిషనర్లు, పోలీసులు**



**కీసర,మేజర్ న్యూస్,(ఆగస్టు 21):** అనుమతి లేకుండా గణపతి మండపాలు ఏర్పాటు చేస్తే నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి, కుషాయిగూడ ఏసీపీ వెంకట్ రెడ్డి లు పేర్కొన్నారు. గురువారం నాగారం, దమ్మాయిగూడ పురపాలక సంఘాల పరిధిలోని నాగారం స్టార్ ఫంక్షన్ హాల్లో సమన్వయ సమావేశం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి పర్యవేక్షణలో జరిగింది. నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి, దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ వెంకట్ రెడ్డి, కీసర సిఐ ఆంజనేయులు ల సంయుక్త ఆధ్వర్యంలో అధికారులు, వివిధ పార్టీల నేతలు, యువత పెద్దయెతున్న పాల్గొన్నారు.

**ముఖ్య అంశాలు:**

-గణేష్ మండపాలకు మున్సిపల్ & పోలీస్ శాఖల ముందస్తు అనుమతి తప్పనిసరి.

-విద్యుత్ భద్రత, అగ్ని ప్రమాద నియంత్రణ పరికరాలు, జనరేటర్లు, సౌండ్ సిస్టమ్లపై కచ్చితమైన నిబంధనలు.

-అనుమతి లేకుండా ఏర్పాటైన మండపాలపై చట్టపరమైన చర్యలు.

-నిమజ్జనం కోసం ట్రాఫిక్ శాఖ ప్రత్యేక రూట్ మ్యాప్, డ్రోన్ కెమెరాల నిఘా, పోలీస్ పికెట్లు, ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు ఏర్పాటు.

-ఇరిగేషన్ శాఖ ద్వారా నిమజ్జన కుంటల పరిశుభ్రత, నీటి మట్టం, భద్రతా పర్యవేక్షణ.

-మత్స్య శాఖ చేపల సంరక్షణ చర్యలు.

-పెద్ద విగ్రహాల నిమజ్జనం కోసం ప్రత్యేక క్రేన్లు, బార్జిలు సిద్ధం.

కీసర ఆర్డీవో మాట్లాడుతూ – "ఇది ప్రభుత్వ బాధ్యత కాదు. మండపాల నిర్వాహకులు, కాలనీ సంఘాలు కూడా సమానంగా సహకరించాలి. చట్టబద్ధంగా చర్యలు తీసుకుంటే వేడుకలు మరింత సజావుగా సాగుతాయి" అని అన్నారు.

ఈ సమావేశంలో మండప నిర్వాహకులు, కాలనీ సంఘాల ప్రతినిధులు తమ సమస్యలను తెలియజేసి, వాటికి తగిన పరిష్కారం అందిస్తామని మున్సిపల్ అధికారులు హామీ ఇచ్చారు. పూర్తిగా సహకార వాతావరణంలో ఈ సమావేశం ముగిసింది.

# ఉద్యోగుల ఐక్యతతో మెడ్చల్ కలెక్టరేట్‌లో బోనాల జాతర

**టీఎన్జీఓ'స్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో వేడుకలు**



బోనం ఎత్తిన టీజాక్ చైర్మన్ మారం జగదీష్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 21):** భక్తి, ఉత్సాహాల నడుమ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం గురువారం పండుగ వాతావరణంతో కళకళలాడింది. జిల్లా టీఎన్జీఓ'స్ అధ్యక్షుడు రవి ప్రకాశ్ ఆధ్వర్యంలో ఉద్యోగులు బోనాల పండుగను అట్టహాసంగా నిర్వహించారు. అమ్మవారికి ఘనమైన పూజలు, పోతరాజుల ఊరేగింపులు, డప్పుల దరువులు, కళాకారుల విన్యాసాలు కలగలిపి వాతావరణాన్ని ఉత్సాహ భరితంగా మార్చాయి.

ఈ సందర్భంగా టీఎన్జీఓస్ రాష్ట్ర అధ్యక్షులు, టీజాక్ చైర్మన్ మారం జగదీశ్వర్ స్వయంగా బోనం ఎత్తి అమ్మవారికి సమర్పించారు. "అమ్మవారి బోనం మనందరికీ శక్తి, ఐక్యత ప్రసాదిస్తుంది. ఉద్యోగుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాం" అని ఆయన పేర్కొన్నారు. జిల్లా టీఎన్జీఓస్ అధ్యక్షుడు రవి ప్రకాశ్ మాట్లాడుతూ – "జిల్లా ఉద్యోగులంతా కలసి కట్టుగా భక్తిశ్రద్ధలతో బోనాలను నిర్వహించడం ఆనందదాయకం. ఉద్యోగ సంఘాల ఐక్యతే మా బలం" అని అన్నారు.



కలెక్టరేట్‌లో బోనాల సందర్భంగా.. టీఎన్జీవో'స్ నాయకులు

ఈ కార్యక్రమంలో కస్తూరి వెంకటేశ్వర్లూ (టీఎన్జీఓస్ కేంద్రసంఘం అసోసియేట్ అధ్యక్షులు), ఎం. సత్యనారాయణ గౌడ్ (కోశాధికారి), సీనియర్ నాయకుడు లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి భరత్ కుమార్, అసోసియేట్ అధ్యక్షులు స్యామ్యూల్ పాల్, కోశాధికారి శేష సాయి గిరికాంత్, వైస్ ప్రెసిడెంట్ రవి చంద్రన్, జాయింట్ సెక్రటరీలు నాగరాజ్, అశ్విని, ఆఫీస్ సెక్రటరీ ఎం.రూప, ఆర్గనైజింగ్ సెక్రటరీ చి.సుధీర్ కుమార్, ప్రచార కార్యదర్శి వి.కోండల్ రావు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఎన్.వినయ్ కాంత్, ఎం.డి. సజీద్ ఆర్టారి తదితరులు పాల్గొన్నారు. అలాగే కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి, మెడ్చల్, శామీర్‌పేట్, కలెక్టర్ ఆఫీస్, వెటర్నరీ ఫోరం, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం, పంచాయతీ కార్యదర్శులు, సర్వే అండ్ ల్యాండ్స్ రికార్డ్స్, చీఫ్ ప్లానింగ్ ఆఫీస్, క్లాస్-IV విభాగాల నుంచి అధ్యక్షులు, కార్యదర్శులు హాజరయ్యారు. నజీమా, కార్తీక్, లింగాల అక్షయ్, ఉమా కాంత్, శ్రీనివాస్, అరుణ, సత్యజ్యోతి, భాస్కర్, మాణిక్యం తదితరులు కూడా అమ్మవారిని దర్శించుకున్నారు. ముఖ్యంగా మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాలను సమర్పించడం ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

సంప్రదాయబద్ధంగా, భక్తి మేళవించి ఉద్యోగ సంఘాలు నిర్వహించిన ఈ బోనాల వేడుక, తెలంగాణ ప్రత్యేకతను ప్రతిబింబించడమే కాకుండా ఉద్యోగుల ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది.



# నారపల్లి శ్రీశ్రీశ్రీ కట్ట పోచమ్మ తల్లి ఆలయ పున:నిర్మాణానికి లక్ష నాలుగు వేల విరాళం అందించిన పోచారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సుర్వి రవీందర్ గౌడ్



బిక్షపతి గౌడ్ కు విరాళం అందిస్తున్న రవీందర్ గౌడ్.

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 21) :** పోచారం మున్సిపాలిటీ పరిధి నారపల్లిలోని విద్యుత్ కార్యాలయం సమీపంలోని శ్రీశ్రీశ్రీ కట్ట పోచమ్మ తల్లి దేవాలయం పున:నిర్మాణానికి పోచారం మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ సుర్వి రవీందర్ గౌడ్ లక్ష నాలుగు వేల రూపాయాల విరాళం ఆలయ కమిటీ అధ్యక్షుడు పల్లె బిక్షపతి గౌడ్‌కు గురువారం అందజేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ గ్రామ దేవతల ఆశీస్సులు ఎల్లప్పుడు తమపై తమ మున్సిపాలిటీ ప్రజలపై ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు బండ్లగూడ అశోక్ గౌడ్, సుర్వి శ్రీనివాస్ గౌడ్, సుర్వి శశాంక్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, సురేష్, జంగయ్య,పరుశురాం, యాదయ్య, కృష్ణమూర్తి, ఘన శ్రీనివాస్, వికాస్ గౌడ్, యాదగిరి, శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైమ్ ల్యాండ్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కొమ్మిడి జగన్ మోహన్ రెడ్డి



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఆగస్టు, 21):** ఘట్‌కేసర్ పట్టణంలోని ప్రైమ్ ల్యాండ్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కొమ్మిడి జగన్ మోహన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం వెంచర్ లోని గణపతి ఆలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి అధ్యక్షుడిగా జగన్మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సాల్వేరు రాజేష్, ఉపాధ్యక్షలుగా శ్రీనివాస్ రెడ్డి, సోమసాని రమేష్, దంతాల అనిల్, కోశాధికారిగా మా మిళ్ల సత్యనారాయణ, సహాయ కార్యదర్శిగా బర్ల రాధాకృష్ణ ముదిరాజ్ సభ్యులను ఎన్నుకున్నారు.

# సీఎం సహానిధి చెక్కులు అందజేసిన మాజీ ఎంపిపి పటేల్ విజయ్ కుమార్....



**దౌల్తాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 21):** మండలం లోని చెల్లాపూర్ గ్రామా నికి చెందిన నజీర్ బేగం మరియు బీ పకిరప్ప కు సీఎం సహానిది చెక్కులు మాజీ ఎంపీపి పటేల్ విజయ్ కుమార్ అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం సహా నిధి పేదల కు వరం లాంటిది అన్నా రు. పేద ప్రజలకు వైద్య నిమిత్తం ఆర్థిక ఇబ్బందులు లేకుండా సీఎం సహాయనిది ఎంతగానో సహాయ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

**ఓసాట్ ఆధ్వర్యంలో డబిల్ పూర్ పాఠశాలలో**

# అదనపు తరగతి గదుల నిర్మాణం



**మేడ్చల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 21):** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని డబిల్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఓన్ స్కూల్ అట్ ఎ టైమ్ (ఓసాట్) సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన ఐదు ఆధునిక తరగతి గదుల పాఠశాల భవనాన్ని గురువారం మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ప్రారంభించారు. సుమారు 90 లక్షల వ్యయంతో ఒక సంవత్సరం పాటు కృషి చేసి నిర్మించిన ఈ భవనం విద్యార్థులకు సురక్షితమైన, ఆధునిక విద్యాభ్యాస వాతావరణాన్ని కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ విద్యార్థుల కోసం ఓసాట్ చేస్తున్న సేవలు అణిర్వచనీయమని అభినందించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి నిర్మల జే. పుల్లూరు బెంగళూరును ప్రత్యేకంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ఓసాట్ సంస్థను గ్రామానికి తీసుకురావడానికి కృషి చేసిన మాజీ సర్పంచ్ రాజ మల్లారెడ్డి, మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు రజిత రాజమల్లారెడ్డి దంపతుల సహకారాన్ని గుర్తు చేశారు. గ్రామ మాజీ సర్పంచ్ రాజ మల్లారెడ్డి మాట్లాడుతూ – "ఓసాట్ సంస్థ సహకారంతో పాఠశాలకు కొత్త తరగతి గదులు లభించాయి. విద్యార్థులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించి జిల్లాలోనే పాఠశాలను ప్రతిష్టాత్మకంగా నిలబెట్టాలి" అని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులను పూర్తి చేయించండి

–డీఎంసీని కోరిన మధురానగర్ సంక్షేమ సమితి నేతలు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: తమ కాలనీలో పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులను పూర్తి చేయించాలని జీహెచ్ఎంసీ సర్కిల్–19 డిప్యూటీ కమిషనర్ రజినీకాంత్ రెడ్డిని మధురానగర్ కాలనీ నేతలు కోరారు. ఈ మేరకు మధురానగర్ సంక్షేమ సమితి నేతలు గురువారం డీఎంసీని సర్కిల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారు డీఎంసీతో మాట్లాడుతూ తమ కాలనీలో సీసీ రోడ్లు తదితర ముఖ్యమైన పనుల విషయంలో చొరవ తీసుకుని వీలైనంత త్వరలో పనులు పూర్తి చేయించాలని కోరారు. దీనికి డీఎంసీ స్పందిస్తూ పెండింగ్ పనుల విషయాన్ని తాను పరిశీలించి వాటి విషయంలో చర్య తీసుకుంటానని తెలిపారని సంక్షేమ సమితి నేతలు తెలిపారు. డీఎంసీని కలిసిన వారిలో మధురానగర్ సంక్షేమ సమితి ఉపాధ్యక్షులు ఎన్.వి.మనోహర్‌రావు, ప్రధాన కార్యదర్శి కోడే సాంబశివరావు, జాయింట్ సెక్రటరీ హనుమంతరావు, కోశాధికారి కె.సుగుణ తదితరులున్నారు.

## బీజేపీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా గంగుల రాధాకృష్ణ యాదవ్



మాదాపూర్,మేజర్ న్యూస్ : రంగారెడ్డి జిల్లా బిజెపి పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఉపాధ్యక్షులుగా శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన గంగుల రాధాకృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలను అప్పగించిన అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి గారికి, రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావుకి ప్రత్యేకంగ కృతజ్ఞతలు తెలిపారు. రంగారెడ్డి జిల్లా అర్బన్ లో పార్టీ అభివృద్ధి కోసం సాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు.భారతీయ జనతా పార్టీ ఎప్పటినుండీ ప్రజల కోసం, దేశం కోసం, జాతి కోసం పోరాటం చేస్తూనే ఉంది. మన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో దేశం కొత్త దిశగా ముందుకు సాగుతోంది. అదే మార్గంలో మన జిల్లా, మన పట్టణం అభివృద్ధి చెందేలా నేను కృషి చేస్తాను.ప్రతీ ఒక్కరిని కలుపుకుంటూ ఎటువంటి తరతమ్యాలు చూపకుండా ముందుకు నడిచే విధంగా సమన్యాయం పాటిస్తానని హామీ ఇచ్చారు.

## బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రవీందర్ యాదవ్



చందనాగర్మా, మేజర్ న్యూస్ : టూరిజం కార్పొరేషన్ చైర్మన్, బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ కు శేరిలింగంపల్లి యువ నేత, బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ లీడర్ రవీందర్ యాదవ్ జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. సహచర తెలంగాణ విద్యార్థి నేతలు తుంగ బాలు, ఆంజనేయులు, విద్యార్థి సంఘం నేతలతో పాటు హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిసి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి విష్ చేశారు. రానున్న రోజుల్లో మరింత ఉన్నతంగా రాణించాలని ఆకాక్షించారు. తెలంగాణ ఉద్యమంలో ముందుండి కొట్లాడిన ఘటనలు గుర్తు చేసుకున్నారు. కెసిఆర్ బాటలో ఉద్యమ స్ఫూర్తితో కాంగ్రెస్ సర్కార్ పై అలుపెరగని పోరాటం చేస్తున్నారు అని గెల్లు శ్రీనివాస్ ను రవీందర్ యాదవ్ కొనియాడారు. రానున్న రోజుల్లో మరిన్ని బలమైన పోరాటాలు చేసేందుకు విద్యార్థులు సిద్ధంగా ఉన్నారు అని రవీందర్ యాదవ్ వెల్లడించారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వంత్.. నాయకులు కార్తీక్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో ట్రాఫిక్ పెట్రోలింగ్ బైక్–ట్రాఫిక్ మార్షల్‌లను ప్రారంభించిన నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ నిర్వహణను పటిష్టం చేసేందుకుగాను నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ గురువారం 50 ట్రాఫిక్ పెట్రోలింగ్ బైక్‌లను,100 ట్రాఫిక్ మార్షల్‌లను లాంఛనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సెక్రెటరి జనరల్ శేఖర్‌రెడ్డి, నగర అదనపు సి.పి. విక్రంసింగ్ మాన్, జాయింట్ సెక్రెటరి రాజశేఖర్‌రెడ్డి, ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ జోయల్ డేవీతోపాటు పలువురు ప్రముఖులు,ట్రాఫిక్ పోలీసు అధికారులు పాల్గొన్నారు. అనంతరం సి.పి. సి.వి. ఆనంద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని పబ్లిక్–ప్రైవేట్ భాగస్వామ్యంతో చేపడుతున్నామని, దీనిద్వారా పోలీసులు,పౌర సమాజం కల్సి హైదరాబాద్‌లో మెరుగైన ట్రాఫిక్ నియంత్రణ,వాహనాలు సులభంగా రాకపోకలు కొనసాగించేందుకు ఎంతో దోహదం చేస్తుందన్నారు. నగరంలో ట్రాఫిక్ నిర్వహణను బలోపేతం చేసేందుకుగాను హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ కీలక చర్యలు తీసుకుందని, అందులో భాగంగా 50 కొత్త ట్రాఫిక్ పెట్రోలింగ్ బైక్‌లను,100 మంది ట్రాఫిక్ మార్షల్‌లను ప్రారంభించామన్నారు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా హైదరాబాద్ ట్రాఫిక్ విభాగంలో ట్రాన్స్‌జెండర్లను నియమించామని, ఇది వారికి ఉపాధికల్పనకు ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయంఅని ఆయన చెప్పారు.

## మెట్రోపాలిటన్ సిటీకి మణిహారం గణేష్ ఉత్సవాలు





హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఈస్ట్ జోన్ పరిధిలో వినాయక మండపాలు నిర్వహించే కమిటీల వారితో పోలీసు ఉన్నతాధికారులు సమావేశం నిర్వహించారు. గురువారం కింగ్ కోఠి, ఈడెన్ గార్డెన్ లో జరిగిన ఈ సమావేశానికి ఈస్ట్ జోన్ డిసిపి ఐపీఎస్ బాలస్వామి, అడిషనల్ డిప్యూటీ సి పి నరసింహ, నాలుగు డివిజన్ల ఏసీపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐపీఎస్ బాలస్వామి మండప నిర్వాహకులకు , జిహెచ్ఎంసి అధికారులకు సూచనలు చేశారు. మెట్రోపాలిటన్ సిటీ కి మణిహారంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు దశాబ్దాలుగా నిలుస్తున్నాయని గుర్తు చేశారు.శాంతియుత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలు జరిగేలా చూడాలని కోరారు. మండప నిర్వాహకులు ఐక్యమత్యంతో అన్ని వర్గాల ప్రజలను కలుపుకుపోతూ ఉత్సవాలు జరుపుకోవాలన్నారు. విగ్రహ కమిటీలకు ఎలక్ట్రిసిటీ, జిహెచ్ఎంసి, వాటర్ బోర్డ్, ఆర్ అండ్ బి, శానిటేషన్ అధికారులు నిత్యం అందుబాటులో ఉండాలని తెలిపారు. అవసరమైతే తమ సేవలను పండగ సందర్భంగా అదనంగా అందించేందుకు సిద్ధంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ అధికారులు 24 గంటలు మండపాల వద్ద వాహనాల రద్దీ లేకుండా చూడాలని ప్రత్యేకంగా సూచించారు. అందరం కలిసికట్టుగా ఈ నవరాత్రులను విజయవంతంగా ముగించుకొని నగరాన్ని ప్రగతి పథంలో మరింతగా ముందుకు తీసుకెళ్దామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాలుగు డివిజన్లకు చెందిన ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు ,ఇతర సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## చౌదరి గూడెంలో నేడే పనుల జాతరను విజయవంతం చేయండి

**- ఎం పి డి ఓ. ప్రవీణ్ కుమార్**

జిల్లేడు. చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఆగస్టు:21): చౌదరి గూడెం మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీ ల లో పనుల జాతర అనే కార్యక్రమం జరుగుతుందని ఎం పి డి ఓ. ప్రవీణ్ కుమార్ తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీ కి సంబంధించిన పనులకు గాను ఒక్కో గ్రామపంచాయితీ కి గాను 9 లక్షల 72 వెలారుపాయలతో గత 2024 లో ప్రతిపాదించిన తీర్మానా లను ఆమోదించిన ట్లు ఆయన తెలిపారు. ఈ పనులు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు జరుగుతాయని ఎం పి డి ఓ. ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం పంచాయతీరాజ్, మరియు గ్రామీణ అభివృధి శాఖ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమా లు రాష్ట్రం మొత్తం ఏక కాలంలో ప్రారంభించ డాని కి" పనుల జాతర"2025' అనే కార్యక్రమం ప్రభుత్వ ఆదేశాలు జారీచేసింది అని ఆయన అన్నారు. అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి లు అందుబాటులో ఉండి గ్రామాల లో దండోరా వేయించాలని ఆయన తెలిపారు. ప్రతి గ్రామములోని ప్రజలు పాల్గొనాలని ఆయన కోరారు. ప్రజల నుండి ఏవె నీ సమస్యలు ఉన్నా గ్రామ సభలో తెలుపాలని ఆయన తెలిపారు. అన్ని గ్రామాల ప్రజలు ఈ కార్యక్రమాన్ని విజయంతం చేయాలని ఎం పి డి ఓ. ప్రవీణ్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు

## బ్రాహ్మణపల్లి గ్రామంలో ఘనంగా బోనాల ఉత్సవాలు



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఆగస్టు 21) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో గురువారం బీరప్ప, మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.డప్పు వాయిద్యాల మధ్య పోతురాజు విన్యాసాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలను సమర్పించారు.ఈ కార్యక్రమంలో గొరిగే భాషయ్య, షెల్వోజీ ఆజి శంకరయ్య, బీరప్ప దేవాలయ చైర్మన్ కొండ్రు జంగయ్య, పాలకవర్గ సభ్యులు, ఎఫ్ ఎస్ సి ఎస్ డైరెక్టర్ కొండ్రు స్వప్న శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ కొండ్రు మల్లేష్, ఐలయ్య, శ్రీశైలం, సిద్ధాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## చౌదరి గూడెం లో నీ మాణిక్ ప్రభు దేవాలయములో సప్తదశ వార్షికోత్సవ ము.

జిల్లేడు. చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఆగస్టు:21): మండల కేంద్రము లోని మాణిక్ ప్రభు దేవాలయము లో శ్రావణ మాస అమావాస్య రోజు ను పురస్కరించుకుని శనవారం నాడు ఉదయం 6.30గంటలకు హనుమాన్ చాలీసా పారాయణము, 8. గంటలకు గోమాత సాయిత ఆంజనేయ స్వామి శోబా యాత్ర దేవాలయము నుండి ప్రారంభ మై గొల్ల కేరినుం డి గ్రామ పురవిధుల గుండా శోబాయత్ర జరుగుతుందని నిర్వాహకులు మాణిక్ ప్రభు తెలిపారు. అనంతరం 11. గంటలకు దేవాలయంలో హనుమాన్ చాలీసా పారాయణము, మహా మంగళ హారతి.11.30. గంటలకు సత్సంగము ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మానికి గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొ నీ విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి

కలెక్టర్ మను చౌదరికి వినతిపత్రం



బోరబండ, మేజర్‌న్యూస్ : చాలా కాలంగా ఎర్రగడ్డ నుంచి పిఆర్‌నగర్ వరకు భూగర్భ డ్రైనేజీ సమస్య పెండింగ్‌లో ఉందని వెంటనే పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరని మర్యాదపూర్వకంగా కలిసారు. ఎర్రగడ్డ నుంచి పిఆర్‌నగర్ వరకు పోయే భూగర్భడ్రైనేజీ పనులు పూర్తి చేయాలని గుత్తా అమిత్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రమేష్‌నాయక్ ఎస్‌సిసెల్ స్టేట్ కో–ఆర్డినేటర్, ఎర్రగడ్డ డివిజన్ కాంగ్రెస్ నాయకులు టిపిసిసి సలీమ్ యప్తై, వాసవి బృందావన్ అపార్టుమెంట్ అధ్యక్షులు హేమంత్‌రావు, విజయ డైరీ చైర్మన్ గౌత అమిత్‌రెడ్డి పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# హిందూ ఉత్సవ భవనం అభివృద్ధికి కోటి రూపాయలు అందిస్తా....



**● ప్రహరీ గోడ, ఇతర వాటిని అభివృద్ధి చేద్దాం ● ప్రభుత్వ చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి వెల్లడి**

**తాండూరు, మేజర్ న్యూస్(ఆగస్టు 21):** తాండూరు పట్టణ సమీపంలో నీ హైదరాబాద్ రోడ్ మార్గంలో నిర్మించానున్న తాండూరు హిందూ ఉత్సవ కమిటీ భవన నిర్మాణం అభివృద్ధి కోసం ఒక్క కోటి రూపా యలు మంజూరు చేస్తా అని ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు హిందూ ఉత్సవ కమిటీ ప్రతినిధులు గురువారం నాడు హైదరాబాద్ నగరంలోని చీఫ్ విఫ్ పట్నం నివాసంలో కలిశారు.

ఈ సందర్భంగా వారు భవనం అభివృద్ధి కోసం నిధులు ఇవ్వాలి అని కోర గా వెంటనే పట్నం స్పందించి భవనం ప్రహరీ గోడ, ఇతర అభివృద్ధి పనుల కోసం ఒక్క కోటి రూపా యలు మంజూరు చేస్తా అని పేర్కొన్నారు. గతంలో తాను మంత్రిగా ఉన్నప్పుడు హిందూ ఉత్సవ కమిటీ భవనంకు స్థలం కేటాహించడం జరిగింది అని గుర్తు చేశారు.గతంలో మైనార్టీ భవనాలను అభివృద్ధి చేసినట్లు, హిందూ ఉత్సవ భావనలను కూడా అభివృద్ధి చేద్దాం అని అన్నారు.

వినాయక చవితి పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ కమిటీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపం ఏర్పాటుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

## ఎస్ఐ రమేష్ కుమార్

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 21):** వినాయక మండపం ఏర్పాటుకు ముందుగానే ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకొని అనుమతి పత్రం పొందాలని కుల్కచర్ల ఎస్ఐ రమేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండపం ఏర్పాటుకు ఆన్‌లైన్‌లో అప్లై చేసిన తర్వాత సంబంధిత పోలీస్ స్టేషన్‌కు దరఖాస్తు కాపీ ఖచ్చితంగా సమర్పించాలని వెల్లడించారు. మండపాలను రహదారులు, అంబులెన్స్ మార్గాలు, అగ్నిమాపక వాహనాల మార్గాలకు అడ్డంకులు కలగకుండా ఏర్పాటు చేసుకోవాలని, విద్యుత్ కనెక్షన్లు సురక్షితంగా అమర్చాలని, షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకొని తప్పనిసరిగా ఉంచాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే వాడాలని ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు, రసాయన రంగులు వాడరాదనీ, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని సూచించారు. అధిక శబ్దం, డీజే మ్యూజిక్ వాడరాదని పేర్కొన్నారు. ఊరేగింపుల కోసం ముందస్తు అనుమతి తీసుకుని, పోలీసులు సూచించిన మార్గంలోనే జరపాలని అన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.



# హుటాహుటిన ఎల్లంపేట, గుండ్లపోచంపల్లి మున్సిపల్ కమిషనర్ల బదిలీ






**మేడ్చల్ మేజర్ న్యూస్ (ఆగస్టు 21):** ఉమ్మడి మేడ్చల్ మండలంలోని ఎల్లంపేట, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీల కమిషనర్ల బదిలీ చేస్తూ పురపాలక శాఖ కార్యదర్శి టీకే శ్రీదేవి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆదేశాలు వెంటనే అమల్లోకి వస్తాయని వెల్లడించారు. ఎల్లంపేట మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న నిత్యానందంను పోచారం మున్సిపాలిటీకి బదిలీ చేశారు. గుండ్లపోచంపల్లి మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న స్వామి నాయక్ను ఎల్లంపేట మున్సిపల్ కమిషనర్‌గా నియమించారు. గజ్వేల్ మున్సిపాలిటీలో మేనేజర్‌గా విధులు నిర్వర్తించిన వెంకట గోపాల్కు పదోన్నతి కల్పించి గుండ్లపోచంపల్లి మున్సిపల్ కమిషనర్‌గా నియమించారు. నూతనంగా ఏర్పడిన ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో అనేక సమస్యలు ఎదుర్కొంటున్న తరుణంలో, కేవలం మూడు నెలలు పూర్తికాకముందే కమిషనర్ బదిలీ జరగడం ప్రజల్లో చర్చనీయాంశమైంది.

# గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరి

## ● ఎస్ఐ శైలజ



**కోట్ పల్లి,మేజర్ న్యూస్ (ఆగస్టు 21):** కోట్‌పల్లి మండలంలోని పలు గ్రామాల్లో గణేష్ ఉత్సవాల సందర్భంగా మండపాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి అని ఎస్ఐ శైలజ తెలిపారు. అనుమతులు ఆన్లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు.

జాగ్రత్తలు & సూచనలు:

-ప్రతి గ్రామంలో గణేష్ మండపాలకు గ్రామ పెద్దలు - యువకులు పోలీసుల అనుమతి తప్పనిసరి.

-మండపాల వద్ద ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా కనీసం టూ వీలర్ వెళ్లేలా దారి ఇవ్వాలి.

-రద్దీగా ఉన్న మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.

-విద్యుత్ కనెక్షన్లకు ఎలక్ట్రిసిటీ అధికారుల అనుమతి తప్పనిసరి.

-మండపాల వద్ద అగ్నిప్రమాదాల నివారణ చర్యలు తప్పనిసరి.

-అనుమానాస్పద బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు కనిపిస్తే పోలీస్ స్టేషన్ లేదా 112కి వెంటనే సమాచారం ఇవ్వాలి.

-డీజేలకు అనుమతి లేదు.

భారీ వర్షాలు కురిసే అవకాశం దృష్టిలో ఉంచుకొని మండపాలు సురక్షితంగా ఏర్పాటు చేయాలి. మండపాల ఏర్పాటుకు సంబంధించిన వివరాలు https://policeportal.tspolice.gov.in/index.htm ద్వారా ఆన్లైన్‌లో నమోదు చేసుకోవాలి.

# కలెక్టరేట్‌లో బోనాల ఉత్సవం

**- పాల్గొన్న అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 21):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో గురువారం బోనాల ఉత్సవం భక్తి, ఉత్సాహాల నడుమ ఘనంగా జరిగింది. టీఎన్జీవో'స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ భువనేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి, డిఆర్వో హరి ప్రియ, ఏవో రాంమోహన్ తదితరులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో వేడుకలు మరింత వైభవోపేతంగా సాగాయి.

# ఈనెల 23న శని అమావాస్య



**మోమిన్ పేట్ మేజర్ న్యూస్ (ఆగస్టు 21):** ఈనెల 23న శని అమావాస్యను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని ఈవో నరేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మోమిన్ పేట మండల పరిధిలోని ఎన్కతల గ్రామ సమీపంలో వెలసిన శనీశ్వర ఆలయంలో హంసారుడు డై, భక్తుల కష్టాలు, బాధలు దూరం చేస్తూ, కోరుకున్నవారికి కొంగు బంగారంగా నిలిచి, ప్రసన్నవదనుడై, కొండంత అండగా వెన్నంటే నిలిచి భక్తులను కాపాడుతున్న శనీశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు అలంకారాలు జరపబడతాయని తెలిపారు. ఈ అమావాస్య రోజు శనిదేవుని సేవించిన, పితృదేవతల అనుగ్రాన్ని ప్రసాదించి. కష్టాలను దూరం చేసి ముక్తిని ప్రసాదిస్తాడు.. కావున భక్తులెల్లరు స్వామి సేవలో పాల్గొని తరించగలరని తెలిపారు.